www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 2 సంచిక -351 శుక్రవారం14 మార్చి 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts



# జగదీశ్‌రెడ్డి పై వేటు



- ఇది అందరి సభ.. మీ సొంతం కాదంటూ స్పీకర్‌నుద్దేశించి జగదీశ్ వ్యాఖ్యలు
- అధికార, విపక్షాల మధ్య తీవ్రస్థాయిలో వాగ్వాదం
- స్పీకర్‌కు క్షమాపణ చెప్పాల్సిందేనని పట్టుబట్టినమంత్రి శ్రీధర్‌బాబు
- జగదీశ్ మాటల్లో తప్పేముంది? మీఒక్కరిదీ అనే పదం అన్ పార్లమెంటరీ కాదు
- ప్రశ్నించిన బిఆర్ఎస్‌నేత హరీశ్‌రావు
- సభ శాంతించకపోవడంతో వాయిదా వేసినస్పీకర్ దాదాపు
- ఐదు గంటల విరామం తరువాత తిరిగిప్రారంభమైన సభ
- స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన జగదీశ్
- ఎథిక్స్ కమిటీకి పంపాలని ఉత్తమ్ సూచన ఎథిక్స్ కమిటీ నిర్ణయం
- వచ్చే వరకు జగదీశ్‌ను సస్పెండ్ చేయాలని డిప్యూటీ సీఎం భట్టి
- ప్రతిపాదన ఆ మేరకు తీర్మానం ప్రవేశపెట్టిన శ్రీధర్‌బాబు



2లో.

హైదరాబాద్ **మార్చి 13** ప్రజావినికిడి: తెలంగాణ అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రె డ్డిని సస్పెండ్ చేస్తున్నట్టు శాసనసభ స్పీకర్ గ డ్డం ప్రసాద్ కుమార్‌ప్రకటించారు. అసెంబ్లీ బ డ్జెట్ సమావేశాలు ముగిసే వరకు ఈ సస్పెన్ష న్ అమల్లో ఉంటుందని వెల్లడించారు. స్పీకర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన జగదీశ్‌రెడ్డి స భ్యత్వం రద్దు చేయాలని స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అసెంబ్లీలో ప్రతిపాదించారు. శాసన వ్యవస్థను అవమానించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్య ల విషయాన్ని ఎథిక్స్ కమిటీకి పంపాలన్నారు. బడ్జెట్ సెషన్స్ ముగిసే వరకు జగదీశ్‌రెడ్డిపై స స్పెన్షన్ వేటు వేయాలని సభావ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు ప్రతిపాదించగా స్పీకర్ గ డ్డం ప్రసాద్ కుమార్ అందుకు ఆమోదం తెలిపారు.

# తెలంగాణ రైజింగ్‌కు మద్దతుగా నిలవండి...

జైశంకర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి



న్యూఢిల్లీ,**మార్చి 13** ప్రజావినికిడి: రాబోయే 25 సంవత్సరాల్లో తెలంగాణను సమున్నతంగా నిలిపేందుకు తమ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు మద్దతుగా నిలవాలని విదేశీ వ్యవహారాలశాఖ మంత్రి సుబ్రహ్మణ్యం జైశంకర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# భగ్గుమన్న బిఆర్ఎస్

- 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం వద్ద పార్టీ నేతల నిరసన
- నేడు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు పిలుపు ఉద్దేశపూర్వకంగానే
- జగదీశ్‌పై సస్పెన్షన్ వేటు ఆయన ఒక్క పొల్లు మాట
- మాట్లాడలేదు : కెటిఆర్ చరిత్రలో ఇది చీకటి రోజు :హరీశ్
- సస్పెన్షన్ సర్కార్ కుట్ర : జగదీశ్ బిఆర్ఎస్ నేతలను తెలంగాణ
- భవన్‌కు తరలించిన పోలీసులు



2లో.

# కేంద్రం కుట్రలను తిప్పికొడతాం



2లో.

- నియోజకవర్గాల పునర్విభజన కాదు..
- దక్షిణాది రాష్ట్రాల ప్రాధాన్యతను కుదించే ప్రయత్నం
- ఢిల్లీలో సిఎం రేవంత్‌రెడ్డి ధ్వజం
- డీలిమిటేషన్‌పై చెన్నైలో జరగనున్న జెఎసి భేటీకి
- రావాలని రేవంత్‌కు తమిళనాడు సిఎం స్టాలిన్ ఆహ్వానం
- రేవంత్‌ను కలిసి ఆహ్వానాన్నిఅందించిన డిఎంకె ప్రతినిధుల
- బృందం అధిష్టానం అనుమతితో వెళ్తా : రేవంత్

# ఈ నెల 15 నుంచి ఒంటిపూట బడులు

- ఒంటిపూట బడులపై విద్యాశాఖ కీలక ప్రకటన
- ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు బడులు
- ప్రభుత్వ, ప్రైవేట్ పరిధిలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు ఆదేశాలు
- మార్చి 15 నుంచి ఏప్రిల్ 23 వరకు ఒంటిపూట బడులు కొనసాగుతాయని ప్రకటన



# ఎమ్మెల్సీలు ఏకగ్రీవం

- ఎమ్మెల్సీలుగా విజయశాంతి, అద్దంకి దయాకర్, దాసోజు శ్రవణ్ ఏకగ్రీవం
- ఐదు నామినేషన్లు రావడంతో ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారి ప్రకటన
- కాంగ్రెస్ నుండి ముగ్గురు, బీఆర్ఎస్, సీపీఐ నుండి ఒక్కొక్కరు చొప్పున ఏకగ్రీవం
- నేటితో ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ గడువు



హైదరాబాద్ **మార్చి 13** ప్రజావినికిడి: తెలంగాణలో ఎమ్మెల్యే కోటాలోని ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. ఐదు స్థానాలకు ఐదు నామినేషన్లు రావడంతో ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ నుండి ముగ్గురు, బీఆర్ఎస్ నుండి ఒకరు, సీపీఐ నుండి ఒకరు ఎమ్మెల్సీ అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేశారు.దీంతో, కాంగ్రెస్ అభ్యర్థులు విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్ నాయక్, బీఆర్ఎస్ అభ్యర్థి దాసోజు శ్రవణ్, సీపీఐ అభ్యర్థి నెల్లికంటి సత్యం ఎమ్మెల్సీలుగా ఎన్నికైనట్లు ప్రకటించారు. వీరితో పాటు ఆరుగురు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసినప్పటికీ, నిబంధనల మేరకు లేవంటూ రిటర్నింగ్ అధికారి తిరస్కరించారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు నేటి సాయంత్రం ఐదు గంటలకు ముగిసింది. గడువు ముగిసేవరకు ఐదు నామినేషన్లు మాత్రమే రావడంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఎన్నికల అధికారి ప్రకటించారు.

# ఎంపీలు, ఎమ్మెల్సీ తీరుపై బీజేపీ ఎమ్మెల్సీ రాజాసింగ్ లేఖ విడుదల

- కొందరు నాయకులతో
- పార్టీకి భారీగా నష్టం
- వారు బయటకుపోతే తప్పిదే
- రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రాదు
- రాజాసింగ్ లేఖపై సర్వత్రా చర్చ



2లో.

# జగదీశ్‌రెడ్డి పై వేటు

**(మొదటి పేజీ తరువాయి)**

రెండో రోజు అసెంబ్లీ సమావేశాల్లో గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద కార్యక్రమం మొదలైంది. ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి మాట్లాడుతూ సభ మీ ఒక్కరిదే కాద ని స్పీకర్ నుద్దేశించి వ్యాఖ్యానించారు.

దీనిపై మండిపడిన కాం గ్రెస్ సభ్యులు స్పీకర్ కు క్షమాపణలు చెప్పాలని పట్టుబట్టారు. ఈ వ్యవహారంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం జరగ గా సభలో గందరగోళ పరిస్థితి నెలకొంది. దీం తో స్పీకర్ సభను వాయిదా వేశారు. మధ్యా హ్నం సభ తిరిగి ప్రారంభమయ్యాక జగదీష్ రెడ్డిని సమావేశాల నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్‌పై బిఆర్ఎస్ సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. తాము మాట్లాడేందుకు అవకాశమివ్వాలని బిఆర్ఎస్ సభ్యులు పట్టు పట్టారు. దీ నిపై బీఆర్ఎస్ సభ్యులు నిరసన వ్యక్తం చేస్తూ సభ నుంచి బయటికి వెళ్లిపోయారు. సచివాలయం రోడ్డులో గల అంబేద్కర్ విగ్రహం వద్ద బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. అయితే జగదీష్ రెడ్డి స్పీకర్ ను అగౌరవపరిచేలా మాట్లాడిన అంశాన్ని ఎథిక్స్ కమిటీకి పంపాలని కాంగ్రెస్ సభ్యులు కోరినట్టు సమాచారం.

సభ్యుల మధ్య తీవ్ర వాగ్వివాదం : తెలంగాణ అసెంబ్లీలో అధికార, విపక్ష సభ్యుల మధ్య తీవ్ర వాగ్వివాదం చోటుచేసుకుంది. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై గురువారం సభలో చర్చ వాడీవేడిగా కొనసాగింది. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సభలో గందరగోళానికి కారణమయ్యాయి.

ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ 36 నిమిషాల గవర్నర్ ప్రసంగంలో 360 అబద్ధాలు చెప్పించారని అన్నారు. ప్రసంగం చదివేటప్పుడు గవర్నర్ మనసు ఎంత నొచ్చుకుందోనని, రైతుల గురించి సభలో మాట్లాడుతుంటే ప్రభుత్వం ఎందుకు భయపడుతోందని ప్రశ్నించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఇప్పటి వరకు అమలు కాలేదని అధికార పార్టీని ప్రశ్నించారు. అంతకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో విఫలమైందని నాలుగు బర్రెల కథను వినిపించారు. దీనిపై స్పందించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గత బిఆర్ఎస్ పాలనలో ఇచ్చిన హామీలపై మండిపడ్డారు. దళిత ముఖ్యమంత్రిని చేస్తామని చెప్పిన కెసిఆర్ తల నరుక్కున్నారా అని ప్రశ్నించారు. లక్ష అబద్ధాలు ఆడి అధికారంలోకి వచ్చారని, ప్రజలకు తప్పుడు వాగ్దానాలు చేశారని ధ్వజమెత్తారు. తరువాత సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాసయాదవ్ మాట్లాడుతూ సభ సంప్రదాయాల ప్రకారం జరగాలని, అధికార పక్షమే సభా మర్యాదలు పాటించకపోతే ఎలాగని ప్రశ్నించారు.

మందబలం ఉందని ఇలా వ్యవహరించడం సరికాదని అన్నారు. ఆయన మాట్లాడుతుండగానే అధికార పార్టీ నేతలు బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా నినానాదాలు చేయడంతో జగదీశ్ రెడ్డి మండిపడ్డారు. ముందు రన్నింగ్ కామెంట్రీ ఆపి మూసుకుని కూర్చోవాలని సీరియస్ అయ్యారు. అనంతరం విప్ ఆది శ్రీనివాస్ కలుగజేసుకుని గవర్నర్‌కు గౌరవం ఇవ్వాలని, ఇదేం పద్ధతి అని మండిపడ్డారు. గవర్నర్ ప్రసంగంలో అన్ని వివరంగా ఉన్నాయని తెలిపారు. అనంతరం జగదీశ్ రెడ్డి మాట్లడుతూ గవర్నర్ ప్రసంగాన్ని తప్పుదోవ పట్టించింది తాము కాదని కాంగ్రెస్ పార్టీనే అని ఆరోపించారు. దీనిపై అసెంబ్లీ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ బీఆర్ఎస్ వైఫల్యాలను తమ సభ్యులు చెప్పారని అందులో తప్పేమి ఉందన్నారు. గత పదేళ్లలో చేయలేనిది తాము ఏడాదిలోనే చేసి చూపించామని పేర్కొన్నారు. ఇంతలోనే స్పీకర్ ప్రసాద్ కుమార్ కలుగచేసుకుని గవర్నర్ ప్రసంగంలోని అంశాలే మాట్లాడాలని జగదీశ్ రెడ్డికి సూచించారు. బీఆర్ఎస్ సభ్యులు అసహనానికి గురికావద్దని, సభా సంప్రదాయాలు పాటించాలని, విరుద్ధంగా వ్యవహరించకూడదని సూచించారు. అయితే స్పీకర్ వ్యాఖ్య పట్ల జగదీశ్ రెడ్డి తీవ్ర అభ్యతరం వ్యక్తం చేశారు.

సభా సంప్రాదాయాలకు ఏది విరుద్ధమో చెప్పాలని, సభ స్పీకర్ సొంతం కాదని జగదీశ్ రెడ్డి కామెంట్ చేశారు. తనను ప్రశ్నించడమే సభా సంప్రదాయాలకు విరుద్ధమని స్పీకర్ అనగా సభలో జగదీశ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై అధికార, విపక్ష సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. వెంటనే జగదీశ్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ సభ్యులు డిమాండ్ చేశారు. స్పీకర్ అధికారాలు, సభ్యుల హక్కులు ఏంటో తేలాకే మాట్లాడతానని జగదీశ్ రెడ్డి బదులివ్వగా సభలో గందరగోళం నెలకొంది. మధ్యాహ్నం వరకు ఇదే అంశంపై చర్చ జరిగింది. ఆ సమయంలో అసెంబ్లీ వాయిదా పడింది. దీంతో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు స్పీకర్‌ను ఉద్దేశిస్తూ జగదీష్ రెడ్డి మాట్లాడిన వీడియోని వీక్షించారు. తిరిగి మధ్యాహ్నం

# కేంద్రం కుట్రలను తిప్పికొడతాం

హైదరాబాద్ **మార్చి 13** ప్రజావినికిడి:

దక్షిణాది రా ష్ట్రాలపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పగబట్టిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వ కుట్రలను ఎదుర్కోవాలని కాంగ్రె స్ పార్టీ ఇప్పటికే సూత్రప్రాయంగా నిర్ణయించిందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అనుమతి తీసుకుని తాను చెన్నై సమావేశానికి హాజరవుతానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశా రు. డీలిమిటేషన్‌తో సౌత్ స్టేట్స్ కు తీవ్ర నష్టం జరుగనుందని ఆరోపించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డితో గురువారం తమిళనా డు మంత్రి కేన్ నెహ్రూ, డీఎంకే ఎంపీలు కనిమొ ళి, ఏ. రాజా, ఎన్.ఆర్ ఇళంగో, కళానిధి వీరాస్వామి, అరుణ్‌నెహ్రూ, డీఎంకే నేతలు భేటీ అయ్యారు. డీలిమిటేషన్, త్రిభాషా అంశాలపై కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 22న చెన్నైలో డీఎంకే నిర్వహించ తలపెట్టిన జేఏసీ సమావేశానికి హాజరు కావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన రేవంత్ రెడ్డి జేఏసీ సమావేశానికి ఆహ్వానం అం దిందని, పార్టీ అనుమతితో ఈ మీటింగ్ కు హాజ రు కానున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో దక్షిణాది రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం పన్నుతున్న కు ట్రను తిప్పికొట్టడం, 2029 ఎన్నికల వరకు జరగబోయే పరిణామాలను ఎదుర్కొనేందుకు అవసరమైన కార్యాచరణపై చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. నియోజక వర్గాల పునర్విభజనకు సంబంధించి ఏవిధంగా వ్యవహరించాలనే అంశంపై తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ కీలకపాత్ర పోషిస్తున్నారని, ఆయనను ప్రోత్సహిస్తామని సీఎం తెలిపారు. నియోజకవర్గాల పునర్విభజనపై తెలంగాణ రాష్ట్రంలోనూ చర్చలు జరిపేందుకు అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని తాము నిర్ణయించుకున్నట్లు రేవంత్‌రెడ్డి తెలిపా రు. ఈ మేరకు అన్ని పార్టీల నేతలను ఆహ్వానించాలని డిప్యూటీ సిఎం మల్లు భట్టి , మాజీ మంత్రి జానారెడ్డికి సూచించినట్లు వెల్లడించారు. చెన్నై మీటింగ్ కంటే ముందే తెలంగాణ ప్రభుత్వ పరంగా కూడా రాష్ట్రంలోని అన్ని పార్టీల అభిప్రాయాలను తీసుకుంటామన్నారు. బీజేపీ పార్టీ నేతలను కూడా అఖిలపక్షానికి ఆహ్వానిస్తామన్నారు. ఇది ఒక రాజకీయ పార్టీకి చెందిన సమస్య కాదని మొత్తం దక్షిణ భారతదేశానికి నష్టం జరగబోయే అంశమఅన్నారు. తెలంగాణ నుంచి కేంద్ర కేబినెట్‌లో ప్రాతినిథ్యం వహిస్తున్నారు. అందువల్ల తెలంగాణతో సహా దక్షిణ భారతదేశానికి నష్టం కలిగించే డీలిమిటేషన్ పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించాలన్నారు. స్టాలిన్ తీసుకున్న నిర్ణయాన్ని అభినందిస్తున్నామన్నారు. ఈ విషయంలో స్టాలిన్ ను ప్రోత్సహిస్తామన్నారు. దక్షిణ భారత దేశం దేశ అభివృద్ధి కోసం అన్ని విధాలా కృషి చేస్తున్నదని కేవలం బీజేపీని దక్షిణ భారతదేశంలోకి ప్రజలు రానివ్వడం లేదనే కక్ష్య సాధింపులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు.

## తెలంగాణ రైజింగ్‌కు మద్దతుగా నిలవండి...

హైదరాబాద్ **మార్చి 13** ప్రజావినికిడి:


ఢిల్లీలో కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి గురువారం కలిశారు. ఈసందర్భంగా 2025 సంవత్సరంలో హైదరాబాద్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న అంతర్జాతీయ కార్యక్రమాలైన మిస్ వరల్డ్, గ్లోబల్ డీప్ టెక్ సదస్సు, భారత్ సమ్మిట్, యానిమేషన్ గేమింగ్, వీఎఫ్ఎక్స్‌తో పాటు వినోద పరిశ్రమలో తెలంగాణ బలాన్ని చాటే ఇండియా జాయ్ వివరాలను కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. ఈ కార్యక్రమాల నిర్వహణ ద్వారా తెలంగాణ రైజింగ్‌ను ప్రోత్సహించేందుకు మద్దతు ఇవ్వాలని కేంద్ర మంత్రి జైశంకర్‌ను సీఎం కోరారు. తెలంగాణ రైజింగ్‌ను విదేశాల్లో భారత్ కార్యక్రమాల్లోనూ ప్రచారం చేయాలని, దౌత్య, లాజిస్టిక్ సహాయంతో హైదరాబాద్‌లో నిర్వహించే కార్యక్రమాల విజయవంతానికి సహకరించాలని కేంద్ర మంత్రి జైశంకర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ ఉందని, అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరమైన హైదరాబాద్‌లో చేపట్టే కార్యక్రమాలకు తమ మంత్రిత్వ శాఖ మద్దతుగా నిలుస్తుందని కేంద్ర మంత్రి జైశంకర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలియజేశారు. కార్యక్రమంలో విదేశీ వ్యవహారాల శాఖ మాజీ మంత్రి సల్మాన్ ఖుర్షీద్, నాగర్ కర్నూలు, భువనగిరి లోక్‌సభ సభ్యులు డాక్టర్ మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

## ఈ నెల 15 నుంచి ఒంటిపూట బడులు

హైదరాబాద్ **మార్చి 13** ప్రజావినికిడి:

ఒంటిపూట బడులపై తెలంగాణ పాఠశాల విద్యాశాఖ తాజాగా కీలక ప్రకటన చేసింది. రాష్ట్రంలో ఈ నెల 15వ తేదీ నుంచి ఒంటిపూట బడులు ప్రారంభమవుతాయని ప్రకటించింది. ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పరిధిలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు మార్చి 15 నుంచి ఏప్రిల్ 23 వరకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పనిచేస్తాయని ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాలను అన్ని మేనేజ్‌మెంట్లు అమలు చేసేలా పాఠశాల విద్యాశాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్లు జిల్లా విద్యాశాఖ అధికారులు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించింది. కాగా, పదో తరగతి బోర్డు ఎగ్జామ్స్ కు విద్యార్థులను సన్నద్ధం చేసేందుకు ప్రత్యేక తరగతులు కొనసాగుతాయని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ తెలిపారు. అలాగే ఎస్ఎస్‌సీ పరీక్ష కేంద్రాలు ఉన్న స్కూల్స్ మాత్రం మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు పనిచేస్తాయని చెప్పారు. ఇక పిల్లలకు మధ్యాహ్న భోజనం 12.30 గంటలకు అందించి ఇంటికి పంపించనున్నారు.

## ఎస్ఎల్‌బీసీ వద్ద కొనసాగుతున్న సహాయక చర్యలు



మహబూబ్‌నగర్,: ఎస్ఎల్‌బీసీ టన్నెల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఆఫీస్‌లో సహాయక చర్యలపై డిజాస్టర్ అండ్ మేనేజ్‌మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ అరవింద్ కుమార్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సహాయక చర్యల పురోగతిని సమీక్షించి.. తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సహాయక బృందాలతో ప్రతిరోజు సమీక్ష నిర్వహిస్తూ.. ఏ రోజుకు ఆ రోజు చేయాల్సిన పనులను అధికారులు సహాయక బృందాలకు వివరిస్తున్నట్లు పేర్కొన్నారు. సహాయక బృందాలు ఎస్ఎల్‌బీసీ రెస్క్యూ ఆపరేషన్లను 24 గంటలు నిరంతరాయంగా కొనసాగిస్తున్నట్లు వివరించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాద ప్రదేశంలో సహాయక చర్యలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయని, దక్షిణ మధ్య రైల్వేకు చెందిన ప్లాస్మా కట్టర్స్, థర్మల్ కట్టర్స్ బృందాలు టన్నెల్ బోరింగ్ మిషన్ ప్లాట్‌ఫామ్‌ను కత్తిరించే పనిలో నిమగ్నమై ఉన్నట్లు వివరించారు. టన్నెల్ బోరింగ్ మిషన్ ప్లాట్‌ఫామ్ కటింగ్ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, తవ్వకాలు జరుగుతున్న డీ-1, డీ-2 ప్రాంతాల్లో సింగరేణి ర్యాట్ మైనర్స్ బృందాలు నిరంతరాయంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. టన్నెల్ లోపల కొనసాగుతున్న సహాయక చర్యల్లో టన్నెల్ బోరింగ్ మిషన్ భాగాలను తొలగించి లోకో ట్రైన్ ద్వారా బయటికి తరలిస్తున్నట్లు చెప్పారు. సహాయక చర్యల్లో రోబో వినియోగం తదితర పనులు కొనసాగుతున్నట్లు చెప్పారు. డీ-1, డీ-2 ప్రదేశాలకు మరోసారి కేరళకు చెందిన కడవర్ డాగ్స్ స్క్వాడ్‌లను పంపినట్లు తెలిపారు. నిరంతరాయంగా డీ-వాటరింగ్ ప్రక్రియ కొనసాగుతుందని వివరించారు. సహాయక చర్యల్లో ఆర్మీ, సింగరేణి మైన్స్ రెస్క్యూ టీం, ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, ర్యాట్ మైనర్స్, కడవర్ డాగ్స్, హైడ్రా, అన్వి రోబోటిక్స్, బృందాలు సహాయక చర్యల్లో పాల్గొంటున్నాయని.. టన్నెల్ లోపల సహాయక చర్యలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయని తెలిపారు.

## ఎంపీలు, ఎమ్మెల్సీ తీరుపై బీజేపీ ఎమ్మెల్సీ రాజాసింగ్ లేఖ విడుదల

### కొందరు నాయకులతో పార్టీకి భారీగా నష్టం

### వారు బయటకుపోతేతప్పిదే రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రాదు

### రాజాసింగ్ లేఖపై సర్వత్రా చర్చ



హైదరాబాద్ **మార్చి 13** ప్రజావినికిడి:

పార్టీలో కొంతమంది ఎంపీలు, ఎమ్మెల్యేలను టార్గెట్ చేస్తూ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ లేఖను రిలీజ్ చేశారు. తెలంగాణలో ఏ ప్రభుత్వం వస్తే ఆ ప్రభుత్వ ముఖ్యమంత్రితో కొందరు నేతలు రహస్య సమావేశాలు పెట్టుకుంటున్నారని ఆరోపించారు. ఇలాంటి మీటింగ్లు పెట్టుకుంటే తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఎప్పుడు వస్తుందని ప్రశ్నించారు. కేంద్ర అధికారులు గమనించాలన్నారు. తెలంగాణ హిందూ సేఫ్‌గా ఉండాలంటే తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం రావాలన్నారు. బీజేపీ గవర్నమెంట్ రావాలంటే పాత సామాను బీజేపీ నుంచి బయటికి వెళ్లి పోవాలన్నారు. కేంద్ర అధికారులు దీనిపైన ఆలోచన చేయాలని కోరారు. ఇది నా పార్టీ.. నా అయ్యా పార్టీ అనేవాళ్లు తెలంగాణలో చాలామంది ఉన్నారన్నారు. వాళ్లని రిటైర్ చేస్తేనే తెలంగాణలో బీజేపీకి మంచి రోజులు వస్తాయన్నారు. ఇది తాను కాదు ప్రతి ఒక్క బీజేపీ సీనియర్ అధికారులు, కార్యకర్తలు ఇదే అనుకుంటున్నారని లేఖలో రాజాసింగ్ పేర్కొన్నారు. గతంలో కూడా బీజేపీని ఒకే సామాజిక వర్గానికి వ్యక్తులు శాసిస్తున్నారని, రాష్ట్ర నాయకత్వం అంతా కూడా రెడ్డి సామాజిక వర్గం చేతిలో ఉందంటూ బాహాటంగానే వ్యాఖ్యలు చేశారు. బీజేపీఎల్పీ నేతగా ఏలేటి మహేశ్వర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుని హోదాలో కిషన్ రెడ్డి ఒకే సామాజికవర్గానికి చెందిన వ్యక్తులు ఉన్నట్లు అప్పట్లోనే రాజాసింగ్ లేఖ రాశారు. దీనిపై బీజేపీ జాతీయ నాయకత్వం పునరాలోచనలో పడినట్లు తెలుస్తోంది. అలాగే ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు పార్టీలో సముచిత స్థానం ఇస్తే కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు ధీటుగా ఎదిగే అవకాశం ఉంటుందని నెలరోజుల క్రితం రాజాసింగ్ విడుదల చేసి లేఖ కూడా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. తాజాగా మరోసారి తెలంగాణ ప్రభుత్వం బడ్జెట్ సమావేశాలు కొనసాగిస్తుండగా కొంతమంది బీజేపీ పార్టీ నుంచి పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు రహస్యంగా రాష్ట్ర ప్రభుత్వ పెద్దలతో సమావేశం అవుతున్నారని, ఇది బీజేపీకి మంచిది కాదన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలంటే బీజేపీ రాష్ట్ర నాయకత్వంలో మొదటి నుంచి పేరుకుపోయిన చాలా మంది నేతలను పార్టీ నుంచి బయటకు పంపించి వేయాలని, వాళ్లని పార్టీ నుంచి బహిష్కరించాలన్నారు. దాంతో పాటుగా పార్టీని తమ అయ్య జాగీరుగా భావిస్తున్న వారు బీజేపీలో చాలా మంది ఉన్నారని, వారంతో కొన్ని సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులే అంటూ ఆరోపణలు చేస్తూ లేఖను రిలీజ్ చేశారు రాజాసింగ్. అలాగే తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బీజేపీ నుంచి కాంగ్రెస్ పార్టీతో టచ్‌లో ఉన్నవారి వివరాలు తనకు తెలుసని.. వారిపై త్వరలోనే బీజేపీ జాతీయ నాయకత్వానికి ఫిర్యాదు చేయబోతున్నట్లు లేఖలో పేర్కొన్నా రాజాసింగ్. దీనిపై రాజకీయ వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చ మొదలైంది.

# భగ్గుమన్న బిఆర్ఎస్

హైదరాబాద్ **మార్చి 13** ప్రజావినికిడి:

రాష్ట్ర శాసనసభలో ప్రజాస్వామ్య విలువలకు పాతరేస్తూ నిరాధార ఆరోపణలతో బిఆర్ఎస్ ఎంఎల్ఎ జగదీష్ రెడ్డిని సస్పెండ్ చేయడం దారుణమని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.రామారా వు విమర్శించారు. అనని మాటల్ని అన్నట్టుగా చెప్పి అబద్ధా ల ఆధారంగానే ఎంఎల్ఎ జగదీష్‌రెడ్డిని కాంగ్రెస్ ప్ర భు త్వం సస్పెండ్ చేసిందని ఆరోపించారు. బడ్జెట్ సమావేశా ల్లో బిఆర్ఎస్ ఉంటే కాంట్రాక్టులు, కమిషన్లు, ఢిల్లీకి పంపుతున్న మూటల విషయాలు చర్చకి వస్తాయనే భయంతోనే తమ గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. జగదీష్ రెడ్డి సస్పెన్షన్ తరువాత బిఆర్ఎస్ ఎంఎల్ఎలు, ఎంఎల్‌సిలతో కలిసి 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్త చేశారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ, జగదీష్‌రెడ్డి సస్పెన్షన్‌కు వ్యతిరేకంగా శుక్రవారం అన్ని నియోజకవర్గాల్లో నిరసన కార్యక్రమాలకు జరుపుతామని వెల్లడించారు. ఉభయ సభల్లో గవర్నర్ చేసిన ప్రసంగంలోని అసత్యాలు, అర్ధసత్యాలను ఎత్తిచూపుతున్న జగదీష్ రెడ్డిని కుట్రపూరితంగానే ప్రభుత్వం సస్పెండ్ చేసిందని పేర్కొన్నారు.

అటు మంత్రులు ఇటు కాంగ్రెస్ శాసనసభ్యులు రన్నింగ్ కామెంట్రీ చేస్తూ ప్రసంగానికి అంతరాయం కలిగించినా కూడా ఆయన ఏమాత్రం సంయమనం కోల్పోలేదని చెప్పారు. ఎండిపోతున్న పంటలు, అధోగతిపాలైన వ్యవసాయం,రైతుల కష్టాలు, జరగని రుణమాఫీ,పడని రైతుబంధు, అమలుగాని ఆరు గ్యారెంటీలు, 420 హామీల వాగ్దాన భంగం మీద ప్రభుత్వాన్ని విమర్శిస్తుంటే తట్టుకోలేని ప్రభుత్వం జగదీష్ రెడ్డిని సస్పెండ్ చేసిందన్నారు. ఆయన ఎక్కడా అన్ పార్లమెంటరీ పదాలు వాడలేదని స్పష్టం చేశారు. ఒక తండ్రిగా ప్రతిపక్ష నాయకుల హక్కులు కాపాడాలని ఆక్రోశం వ్యక్తం చేశారే కాని ఎక్కడా స్పీకర్‌ను అగౌరవపరచలేదని వ్యాఖ్యానించారు. వాస్తవం ఇలా ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం తనకు అలవాటైన నియంతృత్వ పోకడలతో ఐదు గంటలు సభను వాయిదా వేసి ఢిల్లీలో ఉన్న రేవంత్ రెడ్డి ఆదేశం మేరకు ఈ చర్య తీసుకున్నారని కెటిఆర్ మండిపడ్డారు. స్పీకర్ బాధపడి ఉంటే విచారం వ్యక్తం చేయమన్న కెసిఆర్ ఆదేశాలతో స్పీకర్, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రిని కలిసి మూడ్ ఆఫ్ ది హౌజ్ తెలుసుకోవాలని తాము చేసిన సూచనను ఈ ప్రభుత్వం పట్టించుకోలేదని పేర్కొన్నారు. జగదీష్ రెడ్డిని కనీసం వివరణ కూడా అడగకుండా, ఏం తప్పు చేశారో చెప్పకుండానే సస్పెండ్ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం దురంహకారానికి నిదర్శమని ఆగ్రహం వ్యక్తం చేశారు.

నేడు ప్రభుత్వ దిష్టిబొమ్మల దహనానికి కెటిఆర్ పిలుపు కెసిఆర్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రపంచంలోనే అతిపెద్దదైన 125 అడుగుల డాక్టర్ బాబాసాహెబ్ విగ్రహాన్ని సంకెళ్లతో బంధించిన నీచమైన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని కెటిఆర్ విమర్శించారు. బడ్జెట్ సమావేశాల్లో బిఆర్ఎస్ ఉంటే కాంట్రాక్టులు, కమిషన్లు, ఢిల్లీకి పంపే మూటల విషయాలు చర్చకి వస్తాయన్న భయంతోనే తమ గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఢిల్లీకి మూటలు పంపడం మీద తప్ప పేదలకు మంచి చేసే విషయంలో ఈ ప్రభుత్వానికి ఎంత మాత్రం శ్రద్ధ లేదన్న సంగతి ప్రజలకు కూడా అర్థమైందన్నారు. భవిష్యత్తులో తప్పకుండా కాంగ్రెస్‌కు ప్రజాకోర్టులో శిక్ష పడుతుందని హెచ్చరించారు. ఒక గొంతు నొక్కినంత మాత్రాన ఏదో సాధించామని భ్రమ పడతున్న కాంగ్రెస్ అప్రజాస్వామిక వైఖరిని నిరసిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహంకార నియంత్రత పోకడలకు వ్యతిరేకంగా శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ప్రభుత్వ దిష్టిబొమ్మల దహనానికి కెటిఆర్ పిలుపునిచ్చారు.


**శాసనసభలో ఆపినంత మాత్రాన ప్రజాక్షేత్రంలో ఆపలేరు : జగదీష్‌రెడ్డి**

శాసనసభలో ఏం జరుగుతుందో రాష్ట్ర ప్రజలంతా చూశారని బిఆర్ఎస్ ఎంఎల్ఎ జగదీష్ రెడ్డి అన్నారు. ప్రతిపక్షాల ప్రసంగాలను ప్రసారం చేయట్లేదని ప్రజలు చెబుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం నిజాలు దాయాలనుకోవడం సాధ్యం కాదని చెప్పారు. శాసనసభలో తాను అప్రజాస్వామిక వ్యాఖ్యలు చేయలేదని, శాసనసభ హుందాతనం తగ్గించేలా మాట్లాడలేదని వ్యాఖ్యానించారు. స్పీకర్ అధికారులు, విధులేంటో తనకు తెలుసు అని స్పష్టం చేశారు. స్పీకర్ గౌరవానికి భంగం కలిగించేలా మాట్లాడలేదని తెలిపారు. తాను స్పీకర్‌ను కించపరిచేలా మాట్లాడలేదని, ప్రభుత్వాన్ని నిలదీసేలా మాట్లాడానని వివరించారు. తన సస్పెన్షన్ అనేది భయపెట్టే అంశం కాదని, ఇవేమీ తమని ఆపలేవని చెప్పారు. మరింత బలంగా గొంతు వినిపిస్తామని, శాసనసభలో ఆపినంత మాత్రాన ప్రజాక్షేత్రంలో ఆపలేరని వెల్లడించారు.

**కాంగ్రెస్ పార్టీ పట్టపగలు ప్రజాస్వామ్యం గొంతు కోసింది -: మాజీ మంత్రి హరీష్ రావు**

కాంగ్రెస్ పార్టీ పట్టపగలు ప్రజాస్వామ్యం గొంతు కోసిందని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్‌రావు మండిపడ్డారు. అసెంబ్లీ బయట ప్రశ్నిస్తే కేసులు, అక్రమ అరెస్టులు అని, అసెంబ్లీలో ప్రశ్నిస్తే సస్పెన్షన్‌తో గొంతు నొక్కడం అని పేర్కొన్నారు. జగదీశ్ రెడ్డి ఈ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపినందుకు సస్పెండ్ చేస్తారా..? అని ప్రశ్నించారు. అసెంబ్లీ స్పీకర్‌గా ప్రసాద్‌ను ప్రతిపాదించినప్పుడు బిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించిందని గుర్తు చేశారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా 125 అడుగుల ఎత్తు అంబేద్కర్ విగ్రహాన్ని బిఆర్ఎస్ ప్రభుత్వం నెలకొల్పిందని, రాష్ట్ర సచివాలయానికి అంబేద్కర్ పార్టీ పేరు పెట్టింది కెసిఆర్ అని తెలిపారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన మధుయాష్కీ గౌడ్..



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):** సీఎం రిలీఫ్ ఫండ్ పొందడం ద్వారా ఎంతోమంది పేదలు ఆర్థికంగా ఉపశమనం పొందగలుగుతున్నారని,ప్రవేటు ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న సామాన్యులకు వైద్యభారం తగ్గుతుందని టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్,మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ పేర్కొన్నారు. అనారోగ్యంతో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందిన వనస్థలిపురంకు చెందిన భవిరిశెట్టి జ్యోతి ఆర్థిక ఇబ్బందుల రిత్యా వనస్థలిపురం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కుట్ల నరసింహ యాదవ్ సహకారంతో మధుయాష్కీ ని సంప్రదించగా.. స్పందించిన ఆయన రూ.60 వేలు సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించారు.సదరు చెక్కును గురువారం జ్యోతి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా మధుయాష్కీ మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ పేదల పక్షమేనని వారి సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. ఎంతోమంది సీఎం రిలీఫ్ ఫండ్ పొందడం ద్వారా ఆర్థిక ఉపశమనం పొందగలుగుతున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కుట్ల నరసింహ యాదవ్, నరేష్,శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# టిఎన్జీవోస్ కార్యాలయంలో ఇఫ్తార్ విందు



**ప్రజావినికిడి, (నాంపల్లి):** తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ కేంద్ర సంఘ,ప్రధాన కార్యదర్శి అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ అధక్షుడు డాక్టర్. ఎస్.ఎం.హుస్సాని (ముజీబ్) ఆధ్వర్యంలో గురువారం గృహకల్ప కార్యాలయం నాంపల్లిలో ఇఫ్తార్ విందును ఘనంగా ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా.కోదండరామ్, అద్దంకి దయాకర్, ఫహీముద్దీన్ ఖురేషి, మారం జగదీశ్వర్, ఏలూరి శ్రీనివాస్ విచ్చేశారు. ఇఫ్తార్ కార్యక్రమంలో ఉద్యోగులకు ఫలహాలతో సహ భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కేంద్ర సంఘ నాయకులు, మహిళ ఉద్యోగులు, హైదరాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు వివిధ యూనిట్ అధ్యక్షులు, కార్యదర్శులు, ప్రాథమిక సభ్యులు డాక్టర్ ముజీబ్ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగాడా.ముజీబ్ మాట్లాడుతూ ఇఫ్తార్ విందుకు విచ్చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ప్రభుత్వ ఉద్యోగంలో ఉన్నంతకాలం ఇఫ్తార్ విందును కొనసాగిస్తానని తెలిపారు.

# మేకగూడ గ్రామానికి నూతన బస్సు ప్రారంభం..

## నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి అందే బాబయ్య కు ధన్యవాదములు తెలిపిన గ్రామస్తులు..





ప్రజావినికిడి,(షాద్ నగర్): మేకగూడ గ్రామానికి నూతనంగా ప్రభుత్వ బస్సు ప్రారంభించడం జరిగింది.బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి,అందే బాబయ్య,దేపల్లి అశోక్ గౌడ్ చొరవ తో బస్సు ప్రారంభమైందని గ్రామస్తులు తెలిపారు.ఈ సందర్భంగా వారికి గ్రామస్తులు ధన్యవాదములు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో భాను ప్రసాద్,రవితేజ,సాయి ప్రకాష్, రాఘవేందర్,శ్రీకాంత్, వంశీ, గ్రామ యువకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్..



**ప్రజావినికిడి,(రాజేంద్ర నగర్):** పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించే ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీక అని రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.మైలార్దేవ్పల్లి డివిజన్ పరిధిలో గ్రాండ్ ఫంక్షన్ హాల్ లో పార్టీ సీనియర్ నాయకుడు సానం శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో దావత్ ఏ ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు.ఇఫ్తార్ విందులో పాల్గొన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముస్లిం సోదరులతో కలిసి ఉపవాసం విడిచారు.

# బీసీ సేన ఆధ్వర్యంలో ఘనంగా కుమ్మరి మొల్ల జయంతి వేడుకలు

## తెలుగు పాఠ్యపుస్తకాలలో మొల్ల రచనలకు ప్రాధాన్యం ఇవ్వాలి

### ప్రభుత్వ అధికారిక వేడుకలుగా మొల్ల జయంతిని ప్రకటించాలి..





ప్రజావినికిడి,(షాద్ నగర్):
షాద్ నగర్ పట్టణంలో బీసీ సేన ఆధ్వర్యంలో తెలుగు భక్తి సాహిత్యంలో వెలుగు నింపిన మొల్ల మహాకవి జయంతి వేడుకలను బీసీ సేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ యాదవ్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్ ముదిరాజ్ గారు మాట్లాడుతూ,మొల్ల తెలుగు సాహిత్యంలో సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక. సామాన్య కుటుంబం నుంచి వచ్చి గొప్ప భక్తి కవయిత్రిగా ఎదిగారు. ఇలాంటి మహనీయుల జయంతులను ప్రభుత్వ స్థాయిలో అధికారికంగా నిర్వహించాలి..పాఠ్య పుస్తకాల్లో ఆమె రచనలు వేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో షాద్ నగర్ నియోజకవర్గం బిసి సేన అధ్యక్షులు కత్తి చంద్రశేఖర అప్ప అసెంబ్లీ బీసీ సేన మహిళా అధ్యక్షురాలు బాస వరలక్ష్మి ఫరూక్నగర్ మండల్ బి సి సేన అధ్యక్షులు మేకల వెంకటేష్ అసెంబ్లీ బీసీ సేన ప్రధాన కార్యదర్శి భూష%శీ% నరేష్ షాద్నగర్ టౌన్ బీసీ సేన అధ్యక్షులు తంగేడి పల్లి శంకర్ అసెంబ్లీ మహిళా బీసీ సేన ప్రధాన కార్యదర్శి సౌజన్య అసెంబ్లీ మహిళా బీసీ సేన ప్రచార కార్యదర్శి చెరుకు మమత షాద్నగర్ టౌన్ బీసీ సేన ఉపాధ్యక్షులు వరప్రసాద్ యాదవ్ షాద్నగర్ టౌన్ బీసీ సేన ప్రధాన కార్యదర్శి మల్కాపురం రవి షాద్నగర్ గ్రంధాలయ కోశాధికారి రవి గౌడ్ శ్రీనివాసులు చందు తదితరులు పాల్గొన్నారు.

# ఇదెక్కడి ప్రజాస్వామ్యం..

## రైతుబంధుపై ఓ రైతు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే జర్నలిస్టులను అరెస్టు చేస్తారా?

## మహిళా జర్నలిస్టులను అరెస్ట్ చేయడానికి తీవ్రంగా ఖండించిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్..



ప్రజావినికిడి,(షాద్ నగర్):
రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై జర్నలిస్టులు వార్తలను ప్రసారం చేస్తుంటే అప్రజా స్వామి ఇక పద్ధతిలో మహిళా జర్నలిస్టులు అని కూడా చూడకుండా అరెస్టులు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం భయభ్రాంతులకు గురిచేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రైతుబంధు నిధుల విడుదలలో అలసత్వం వహించడం పట్ల రైతు తమ ఆవేదనను వ్యక్తం చేసిన తీరును మహిళా జర్నలిస్టులు రేవతి,తన్వి యాదవుల్ తమ యూట్యూబ్ ఛానల్ లో ప్రసారం చేస్తే, వివరణ ఇవ్వవలసిన ప్రభుత్వం జర్నలిస్టులను అరెస్టు చేయడం దురదృష్టకరమని, జర్నలిస్టులో అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వ లోపాలు ఉంటే ప్రశ్నించే హక్కు మీడియాకు ఉంటుందని,రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే బాధ్యత జర్నలిస్టులకు ఉంటుందని విషయాన్ని ప్రభుత్వం గుర్తించకపోవడమే కాకుండా జర్నలిస్టులను నిర్బంధించడం భావ్యం కాదని అభిప్రాయపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అరెస్ట్ అయిన జర్నలిస్టులను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# తెలంగాణ జాగృతి సంస్థ వ్యవస్థాపకురాలు, ఎమ్మెల్సీ కవితక్క కు జన్మదిన శుభాకాంక్షలు..

**ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి..**




**ప్రజావినికిడి,(హైదరాబాద్):** తెలంగాణ జాగృతి సంస్థ వ్యవస్థాపకురాలు,తెలంగాణ రాష్ట్ర సాధకుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ముద్దుల తనయ ఎమ్మెల్సీ కవిత కు జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేసిన ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బుచ్చిగూడ తాండ్ర వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిమ ఆస్పత్రి సర్కారుకు రెండేళ్ల టాక్స్ బాకీ

ప్రజావినికిడి,(అంబర్ పేట్):
హైదరాబాద్ కాచిగూడలోని ప్రతిమ కార్పొరేట్ ఆస్పత్రి వారు గత రెండేళ్ల నుండి ప్రభుత్వానికి టాక్స్ బాకీ ఉండడంతో జిహెచ్ఎంసి అధికారులు సీజ్ చేశారు.ఆసుపత్రిలో ఎవరైనా రోగి చేరితే వారి జేబుకి చిల్లు పడినట్లే.అదృష్టం బాగుంటే బయటపడతారు లేకుంటే భజగోవిందం పరమానందం అన్న మాదిరిగా ఇక్కడ డాక్టర్ల సేవలు ఉంటాయని రోగుల సహాయకులు తెలిపారు.పేషంట్ల బిల్లులు లక్షల పైనే కానీ ప్రభుత్వానికి చెల్లించే టాక్స్ మాత్రం అంత మాత్రమే. సమయం వచ్చాక పెద్ద వారితో ఒక్క ఫోన్ చేపిస్తే చాలు అంతా శరమాములుగా మారిపోతుంది.ఈ మేరకు జిహెచ్ఎంసి అధికారులు,రెవెన్యూ డిపార్ట్మెంట్,ఇన్ ఫోర్స్ మెంట్ వారు ఆస్పత్రికి విచ్చేసి కంప్యూటర్, ప్రింటర్,ఫర్నిచర్లను గురువారం సీజ్ చేశారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ,గత రెండేళ్ల నుండి 37 లక్షల,37 వేల,7 వందల 13 రూపాయలు ప్రభుత్వానికి బకాయి టాక్స్ కట్టాలని తెలిపారు.ఎన్ని మార్లు ఆస్పత్రికి నోటీసులను జారీ చేసినా స్పందించ పోవడంతో సీజ్ చేయడం జరిగిందని స్పష్టం చేశారు.ఫిబ్రవరి 10వ తేదీన ఇన్ఫార్మ్ చేయడం జరిగిందన్నారు. ఫిబ్రవరి 28 తేదీ వరకు టాక్స్ కడుతామని చెప్పి మార్చి రెండవ వారం వచ్చాక కూడా టాక్స్ కట్టకపోవడంతో సీజ్ చేయడం జరిగిందని అన్నారు. అనంతరం ఆస్పత్రి సిబ్బంది జిహెచ్ఎంసి అధికారులతో ముచ్చటించి రెండు గంటల సమయాన్ని తీసుకున్నారు. అప్పటికి కూడా రెండు గంటల సమయం దాటి నాలుగు గంటల సమయం వచ్చాక కూడా ఎలాంటి సమాచారం ఇవ్వలేదన్నారు. చివరకు పై అధికారులు తెలపడంతో మూడు రోజుల సమయాన్ని తీసుకోవడం జరిగిందని అధికారులు తెలిపారు.దీంతోపై అధికారులు తెలుపడం ద్వారా జిహెచ్ఎంసి అధికారులు సీజ్ ను తొలగించి వారి వస్తువులను తిరిగి అందజేశారు.సీజ్ చేసిన నోటీసు కాగితాలను తీసివేయడం జరిగింది. లక్షల రూపాయల ఫీజులను ముక్కు పిండి వసూలు చేస్తున్న ప్రాతిమ ఆస్పత్రి ప్రభుత్వానికి ట్యాక్స్ చెల్లించకపోవడం విడ్డూరం అని స్థానికులు ఎద్దేవా చేశారు.





# నకిలీ కరెన్సీ ముఠా అరెస్టు

హైదరాబాద్ **మార్చి 13** ప్రజావినికిడి: నకిలీ నోట్లు చెలామణి చేస్తున్న ముఠాను ఎల్‌బి నగర్ పోలీసులు గురువారం అరెస్టు చేశారు. ఏడుగురు నిందితులను అదుపులోకి తీసుకోగా నకిలీ కరెన్సీ ముద్రిస్తున్న గుజరాత్‌కు చెందిన వ్యక్తి పరారీలో ఉన్నాడు. నిందితుల వద్ద నుంచి రూ.11,50,000 నకిలీ నోట్లు, రూ.4లక్షల ఒరిజినల్ కరెన్సీ నోట్లను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం కూకట్‌పల్లికిచెందిన చిన్నొళ్ల మాణిక్య రెడ్డి పెద్ద అంబర్‌పేట్‌లో ఉంటున్నాడు. నల్గొండ జిల్లా, దోమలపల్లెకు చెందిన మామిళ్ల జానయ్య, బీలకంటి భరత్‌కుమార్, జెల్ల వెంకటేష్, దొనకని సత్యనారాయణ, గుండాల వెంకటేష్, ఎపిలోని విశాఖపట్టనానికి చెందిన శివ శంకర్, గుజరాత్ రాష్ట్రం, అహ్మదాబాద్‌కు చెందిన సురేష్ అలియాస్ సురేష్ భాయ్ కలిసి నకిలీ నోట్లు చెలామణి చేస్తున్నారు. ప్రధాన




నిందితుడు మాణిక్యరెడ్డికి వ్యాపారంలో నష్టలు రావడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. ఆన్‌లైలో తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించడంపై వెతకగా గుజరాత్‌కు చెందిన సురేష్ భాయ్ నకిలీ కర్సెనీ చెలమణి గురించి తెలిసింది.

దీంతో జనవరిలో మాణిక్యరెడ్డి గుజరాత్‌కు వెళ్లి సురేష్‌ను కలిసి లక్ష ఒరిజినల్ నోట్లు ఇచ్చి రూ.11.50లక్షల నకిలీ కరెన్సీ నోట్లను తీసుకుని వచ్చాడు. తర్వాత ఈ ఈ విషయం జంగయ్య, వెంకటేష్, సత్యనారాయణ, భారతి,జి.వెంకటేష్‌కు చెప్పాడు. వారు ఒక ఒరిజినల్ నోటుకు నాలుగు నకిలీ నోట్లు ఇచ్చే విధంగా ఒప్పందం చేసుకున్నారు. అంతేకాకుండా నకిలీ బంగారం బిస్కెట్ల పేరుతో మోసం చేయాలని కూడా ప్లాన్ వేసుకున్నారు. ఈ క్రమంలోనే నకిలీ నోట్లు కావాల్సిన వారిని జంగయ్య ఓ ప్రాంతానికి తీసుకుని వచ్చాడు. అక్కడ లక్ష రూపాయల ఒరిజినల్ నోట్లను మాణిక్య రెడ్డి తీసుకుని నకిలీ నోట్లు వారికి ఇవ్వమని తన అనుచరులకు చెప్పి అక్కడి నుంచి వెళ్లిపోయాడు. ఈ క్రమంలోనే 11వ తేదీన సురేష్ భాయ్, మాణిక్యరెడ్డికి ఫోన్ చేసి విశాఖపట్టణానికి చెందిన శివశంకర్‌కు నకిలీ నోట్లు కావాలని చెప్పి అతడి వివరాలు చెప్పాడు. మాణిక్య రెడ్డి, శివశంకర్‌కు ఫోన్ చేసి హైదరాబాద్‌కు రావాల్సిందిగా చెప్పాడు. గురువారం హైదరాబాద్‌కు వచ్చిన శివశంకర్ మాణిక్య రెడ్డిని కలిశాడు. అందరు కలిసి ఓ రెస్టారెంట్‌లో మాట్లాడుతుండగా పోలీసులకు సమాచారం వచ్చింది. వెంటనే దాడి చేసి అందరిని అదుపులోకి తీసుకున్నారు. ఇన్స్‌స్పెక్టర్ వినోద్‌కుమార్, డిఎస్సై నరేందర్ తదితరులు పట్టుకున్నారు.



# బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు అరెస్ట్..

## అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నాకు దిగిన బీఆర్ఎస్..

## ధర్నాకు దిగిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,

## మాజీ మంత్రి హరీష్ రావు,ఎమ్మెల్యేలుఎమ్మెల్సీలు.

## ధర్నాలో పాల్గొన్న ఎమ్మెల్సి నాగరకుంట నవీన్ రెడ్డి..

ప్రజావినికిడి,(హైదరాబాద్): మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డిని అసెంబ్లీ నుంచి అక్రమంగా సస్పెండ్ చేసిన నేపథ్యంలో,ట్యాంక్ బండ్ దగ్గర ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నాకు దిగిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు.ఎమ్మెల్యే జగదీష్



రెడ్డిని అసెంబ్లీ నుంచి ప్రభుత్వం కక్షపూరితంగా సస్పెండ్ చేయడంతో ప్రభుత్వ నిరంకుశ పాలన పై ధర్నాకు దిగిన వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,మాజీ మంత్రి హరీష్ రావు,ఎమ్మెల్యేలను ఎమ్మెల్సీలను ప్రభుత్వం పోలీసులతో అక్రమంగా ధర్నాని బగ్నం చేసి అరెస్టు చేసి తరలించారు.అక్రమ అరెస్టులకు బయపడేదిలేదని ప్రభుత్వాని హెచ్చరించారు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీష్ రావు ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సిలు.ఉన్నారు.

# ప్రభుత్వం దగ్గర డేటా ఉంది..

## ప్రభుత్వం డేటా దాచడం లేదు:మంత్రి పొన్నం

హైదరాబాద్ **మార్చి 13** ప్రజావినికిడి: ప్రభుత్వం దగ్గర డేటా ఉంది. ప్రభుత్వ డేటా దాచడం లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శాసన మండలి లో కుల గణన, బిసి రిజర్వేషన్ల పై జరిగిన చర్చలో ఎంఎల్‌సి తీన్మార్ మల్లన్నకి సమాధానమిచ్చారు. కుల సర్వేపై సభ్యులు సమాచారం ఇచ్చా రని, సర్వేలో పాల్గొన్నారు, ప్రత్యక్ష ఫీల్డ్ విజిట్ చేశామన్నారు. రాష్ట్రంలో ప్రతి 150 ఇళ్లను ఒక యూనిట్‌గా తీసుకొని ఆ 150 ఇళ్లకు ఒక ఎన్యుమరెటర్ ని 10 మంది ఎన్యుమరెటర్లకు ఒక పరిశిలకుడిని పెట్టి వికేంద్రీకరణ ద్వారా శిక్షణ ఇచ్చి ప్రశ్నావళి ఇచ్చి సమాచారాన్ని సేకరిం చామని వెల్లడించారు. స్వచ్ఛందంగా తెలంగాణ సమాజం సమాచారం ఇచిందని పేర్కొన్నారు. బలహీన వర్గాలకు 56 శాతంగా ఈ ప్రభుత్వం దగ్గర లెక్కలు ఉన్నాయని వెల్లడించారు. బిసి మేధావులను, ప్రొఫెసర్ పని సంఘాల నాయకులను, మా ఛాంబర్‌లో సమావేశాన్ని ఏర్పాటు చేశా, వారు మూడు అంశాలు కోరారన్నారు. మిస్ అయిన వారు ఉంటే అప్లికేషన్ పెట్టుకోవటానికి అవకాశం ఇవ్వాలని కోరారని వెల్లడించారు.

గత నెల 12 నుండి 28 వ తేది మధ్య ఆన్‌లైన్‌లో ప్రత్యేక ప్రజా పాలన కార్యాలయాలలో పోన్ ద్వారా సమాచారం ఇస్తే ఇంటి వద్దకు వచ్చి సమా చారాన్ని సేకరించారని, సమాచారాన్ని సేకరించి 18 వ తారీఖు చట్టం చేస్తున్నామని వెల్లడించారు. చట్టం చేసి కేంద్రం



వద్దకు పోయి స్థానిక సంస్థలతో పాటు విద్యా ఉపాధి అవకాశాల్లో రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేస్తున్నామని తెలిపారు. దీనిని అమలు చేసుకునే దిశగా బలహీన వర్గాల బిడ్డగా శాతానికి సంబంధించి ఈ మేజర్ అంశానికి విఘాతం చేయవద్దని కోరారు. రాహుల్ గాంధీ దేశ వ్యాప్తంగా కుల గణన చేయాలని చెప్తున్నారన్నారు. జాతీయ స్థాయిలో అధికారంలో అన్న పార్టీ కుల గణన చేయడం లేదన్నారు.56 శాతం బిసి జనాభాకి 42 శాతం రిజర్వేషన్ లు చేస్తున్నామని, దీనిపై రాజ్యాంగ సవరణ జరగాలన్నారు. ఇడబ్లూఎస్ కోసం 10 శాతం రిజర్వేషన్ల కోసం రాజ్యాంగ సవరణ చేశారు. దానిని రోల్ మోడల్ తీసుకొని ఎందుకు చేయరు అని అడిగడానికి ప్రయత్నం చేస్తున్నామని వెల్లడించారు. 'సర్వేలో పాల్గొన్నాం. అందరం సమాచారం ఇచ్చాం. ప్రత్యక్షంగా నేను పర్యవేక్షించాను. సమాచారం ఏమైనా పొరపాటు ఉంటే అడగండి. ఆరోపణలు చేస్తే పొరపాటు. 150 ఇళ్లకు ఒక స్టిక్కర్ వేసి ఒక ఎన్యుమారెటర్ ను వేసి సమాచారాన్ని సేకరించాం.

కొంత మిగిలి ఉంటే హైదరాబాద్ , వరంగల్ కార్పొరేషన్ లలో మిగిలి ఉంటాయి. ఈ సమాచారం ద్వారా 42 శాతానికి రాజకీయంగా ,విద్యా , ఉపాధి పరంగా రిజర్వేషన్లకు చట్టబద్ధం చేస్తున్నాం. దీనికి ఎలాంటి ఆటంకం లేకుండా రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి రావాలి. దీనికి సంబంధించి చట్టం ఎలా చేద్దాం అని సలహా ఇవ్వండి.కేంద్రం దగ్గరకు వెళదాం అడుగుదాం..ఎలా అమలు చెద్దమో కోట్లాడుదాం. లక్ష మంది ప్రభుత్వ ఉద్యోగులను చీఫ్ సెక్రటరీ నుండి గ్రామ స్థాయి వరకు వాడాం. పారదర్శకంగా ఎక్కడ పొరపాటు జరగకుండా రాజకీయ ప్రమేయం లేకుండా స్వచ్ఛంద సమాచారం జరిగింది. 56 శాతం బిసి జనాభా వచ్చింది. కుల గణన తరువాత రిజర్వేషన్లు అమలు కోసమే స్థానిక సంస్థల ఎన్నికలు కూడా వాయిదా వేసుకున్నాం. ఈ అమలు జరగాల్సిందే అని ప్రభుత్వం ముందుకు పోతుంద'ని వెల్లడించారు.

# సిఎం చంద్రబాబుతో నాగం భేటీ

అమరావతి **మార్చి 13** ప్రజావినికిడి: మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత నాగం జనార్దన్‌రెడ్డి ఏపీ ముఖ్యమంత్రి నారా చ ం ద్ర బా బ ు నా య ు ు డ ు ని మర్యాదపూర్వకంగా కలిశారు. చాలాకాలం తర్వాత చంద్రబాబును ఏపీ అసెంబ్లీలో గురువారం కలువడంతో నాగంను చంద్రబాబు ఆత్మీయంగా పలకరించారు. నాగం



గారు ఎలా ఉన్నారు ? ఆరోగ్యం ఎలా ఉంది? కలిసి చాలారోజులైంది. పిల్లలు ఏం చేస్తున్నారంటూ బాబు ఆరా తీశారు. ఆరోగ్యం కాపాడుకోవాలని సూచించారు. ఓబులాపురం మైనింగ్‌కు సంబంధించి ఉమ్మడి ఏపీలో అప్పటి తెలుగుదేశం నేతలపై కేసులు నమోదైన విషయం తెలిసిందే. కేసుల విచారణలో భాగంగా విజయవాడ ప్రజాప్రతినిధుల కోర్టుకు నాగం హాజరయ్యారు. ఈ క్రమంలోనే నాగం అసెంబ్లీలోని సీఎం చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఉమ్మడి రాష్ట్రంలోని కేసులను ఎట్టకేలకు కొట్టివేయడంపై బాబు చంద్రబాబు ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. ఇద్దరు నేతలు ఉమ్మడి ఏపీలో చేసిన పోరాటాలపై చర్చించారు. నాగం ్గ÷ర్ బ్రాండ్‌గా ఉండేవారని, పార్టీ ఆదేశిస్తే దూసుకెళ్లేవారని బాబు పేర్కొన్నారు. నాల్గోసారి బాబును సీఎంగా చూడడం సంతోషాన్ని ఇచ్చిందని నాగం పేర్కొన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలు బాగుండాలని.. తెలుగు ప్రజలు అన్నిరంగాల్లో విజయం సాధించాలన్నదే తన అభిమతమని నాగం తెలిపారు.

# భారతీయ సంస్కృతిలో హోలీపండగకు ప్రత్యేక స్థానం

హైదరాబాద్ **మార్చి 13** ప్రజావినికిడి:

హోలీ పండుగ భారతీయ సంస్కృతిలో ప్రత్యేకమైన స్థానం కలిగి ఉంది. ఇది రంగుల పండుగ మాత్రమే కాకుండా.. అనేక పురాణ కథలతో ముడిపడి ఉంది. కామదహనం, హోళికా దహనం, రాధాకృష్ణుల రంగుల ఆటలు ఈ పండుగకు ప్రాముఖ్యతను పెంచాయి. హోలీ సామాజిక ఐక్యత, ఆనందం, సంప్రదాయాలను వ్యక్తపరిచే పండుగగా నిలుస్తుంది. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే పండుగల్లో మరో ముఖ్యమైన పండుగ. హోలీ అంటే రంగుల పండుగ. ఫాల్గుణ మాసం శు క్లపక్ష పౌర్ణమి నాడు హోలీ పండుగను జరుపుకుంటారు. పౌర్ణమి రాత్రి హోలికా దహనం చేస్తారు. మరునా ఒకరిపై ఒకరు రంగులు జల్లుకుంటూ ఉత్సాహంగా హోలీ వేడుకలను ఆస్వాదిస్తారు. దీనిని ధూలేడి పండుగ అని అంటారు. హోలీ పండుగ అంటేనే ఉత్సాహభరితమైన పండుగ. 'రంగుల పండుగ'. చిన్నా పెద్దా అంతా దేశవ్యాప్తంగా ఎంతో ఘనంగా జరుపుకునే పండుగల్లో హోలీ కూడా. వసంతం రాకను తెలియ చెప్పే పండుగ. భారతదేశం వ్యాప్తంగా హోలీని గొప్పగా జరుపుకుంటారు. ఒక్కోప్రాంతంలో ఒక్కోలా దీనిని చేసుకుంటారు. శ్రీకృష్ణుని జన్మస్థలమైన మధుర, బృందావనంలో హోలీకి ప్రత్యేక ప్రాధన్యత ఉంది. ప్రధానంగా అన్ని చోట్ల రంగులతో వేడుక చేసుకుంటారు.హోలీ రోజున ఒకరిపై ఒకరు రంగులు చల్లుకోవడం తెలిసిందే. హోలీ రోజు రంగులను అందరు చల్లుకోరు. ముఖ్యంగా సోదర బంధం కలిగిన వారు ఒకరికొకరు చల్లుకోరు, తోడబుట్టిన వారిపై రంగులు చల్లరు. ఈ రంగు చల్లడం అనేది బావా మరదల్లు, వరస అయ్యే వారితోనే రంగులాట ఆడతారు. అయితే స్నేహితులకు, పరిచయం లేని వారికి కూడా ఈ రంగులు చల్లవచ్చు. పర్యావరణానికి, మన చర్మానికి ఎలాంటి హాని జరగకుండా ఉండాలంటే సేంద్రీయ, సహజమైన రంగులు ఎంచుకోవడం ఉత్తమం. అలాగే స్నేహితులతో హోలీ ఆడేటపుడు అప్రమత్తంగా ఉండాలి.

### వేర్వేరు ప్రాంతాల్లో వేర్వేరు ఆచారాలు

హోలీ పండుగ వస్తోందంటే చాలు దేశవ్యాప్తంగా చిన్నా పెద్ద తేడా లేకుండా అందరూ రంగుల్లో మునిగి తేలుతూ పేద, ధనిక తారతమ్యం లేకుండా ఉత్సాహంగా ఈ వేడుకను జరుపుకుంటారు. భిన్న మతాలు, ప్రాం తాలు, భాషలు మాట్లాడే వారితో భిన్నత్వం లో ఏకత్వంలా కనిపించేభాగ్యనగరంలో ఈ వేడుకను నూతనోత్సాహంతో జరుపుకోవడం విశేషం.హిందూ పంచాంగం ప్రకారం ప్రతీ ఏడాది పాల్గుణ మాసంలో పౌర్ణమి రోజున హోలీ వస్తుంది. ఈ ఏడాది మార్చి 14న వచ్చింది. అయితే సత్య యుగం నుంచి జరుపుతున్నారు. ఈ సమయంలో కాముని దహనం, డోలికోత్సవం వేడుకలను కూడా జరుపుకొంటారు. ఈ పండుగ చలికాలానికి వీడ్కోలు చెప్పే వసంత రుతువు ప్రారంభాన్ని సూచిస్తుంది.పౌర్ణమి తిథినాడు పశ్చిమ బెంగాల్లో హోలీ రోజు శ్రీకృష్ణుడి విగ్రహాన్ని ఊయలలో ఉంచి



డోలికోత్సవం నిర్వహిస్తారు. హిరణ్యకశిపుడు ప్రహ్లాదుడిని ఎలాగైన చంపాలని సోదరి హోలికను పంపుతాడు. ప్రహ్లాదుడిని ఒడిలో కూర్చొబెట్టుకుని మంటల్లో దూకుతుంది. ఆ సమయంలో ప్రహ్లాదుడు విష్ణు నామ స్మరణలో ఉన్నందున ప్రహ్లాదుడికి ఏమి కాదు, కానీ హోలిక మాత్రం మంటల్లో కాలి బూడిద అవుతుంది. ఇలా చెడు అంతానికి సంకేతంగా కామదహనంగా హోలీ నిర్వహిస్తారు.

### కృత్రిమ రంగులకు దూరంగా ఉంటే మేలు

వసంతం మొదలయ్యే ముందు జరుపుకునే హోలీ పండుగకు చాలా ప్రాధాన్యత ఉంది. హిందువులు, నేపాల్ దేశస్థులు ఈ హోలీని జరుపుకుంటారు. హిందూ కేలండర్ ప్రకారం ఫాల్గుణ పౌర్ణిమ రోజున ఈ రంగుల పండుగను హోలీగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. హిందూ పురాణాల ప్రకారం ఈ హోలీ జరుపుకోవడం వెనుక ఓ బలమైన కారణమే ఉంది. రాక్షసుల రాజు హిరణ్యకశిపుడి సోదరే ఈ హోలికా. బ్రహ్మ దేవుడు ఇచ్చిన వరంతో హిరణ్యకశిపుడిని చంపడం దాదాపు అసాధ్యంగా మారడంతో అతడు అహంభావిగా మారతాడు. ఆ అహంకారంతోనే స్వర్గంతోపాటు భూమిపై కూడా దాడులు చేస్తుంటాడు. అయితే హిరణ్యకశిపుడి తనయుడు ప్రహ్లాదుడు మాత్రం విష్ణు భక్తుడు. దేవుడిని పూజించడం మానుకోవాలని ప్రహ్లాదునికి ఎన్నిసార్లు చెప్పినా వినకపోవడంతో అతన్ని చంపడానికి హిరణ్యకశిపుడు ఎన్నోసార్లు ప్రయత్నించి విఫలమవుతాడు. చివరగా తన సోదరి హోలికా ఒడిలో కూర్చోవాల్సిందిగా ప్రహ్లాదుడిని హిరణ్యకశిపుడు ఆదేశిస్తాడు. అగ్ని దహించకుండా హోలికా ఓ వరాన్ని పొందుతుంది. ఆమె ఒడిలో ప్రహ్లాదున్ని కూర్చోబెట్టి అగ్నికి ఆహుతి చేయాలని హిరణ్యకశిపుడు భావిస్తాడు. అయితే ఆ ప్రయత్నమూ విఫలమవుతుంది. ఆ మంటల్లో హోలికా పూర్తిగా కాలిపోయి మరణిస్తుంది. ప్రహ్లాదుడు పొందిన ఈ మోక్షాన్ని, హోలికా దహనమవడాన్ని హోలీగా జరుపుకుంటారు. అందుకే హోలీకి ముందు రోజు హోలికాను దహనం చేయడం ఆనవాయితీగా వస్తున్నది. అయితే దక్షిణ భారతదేశంలో దీనినే కామదహనంగా వ్యవహరిస్తున్నారు. కృష్ణుడు జన్మించిన మధురలో ఈ హోలీ పండుగను 16 రోజుల పాటు జరుపుకుంటారు. ఉత్తర భారతంలో హోలీ నాడు భంగు అనే మత్తు పానీయాన్ని సేవించడం కూడా ఆనవాయితీగా వస్తున్నది. మన్మధుడి మరణాన్ని కూడా కామదమనంగా భావిస్తారు. మొత్తంగా రకరకాలుగా ఆనవాయితీలు ప్రాంతాన్ని బట్టి ఉన్నాయి. వీటిని ఆచరిస్తూ రంగుల పండగను జరుపుకోవడం వస్తోంది. రంగుల పండుగ హోలీ వచ్చేసింది. గురువారం దేశవ్యాప్తంగా ఈ పండుగను ఘనంగా జరుపుకోనున్నారు. చిన్నా, పెద్దా తేడా లేకుండా అందరూ రంగుల్లో మునిగి తేలడానికి సిద్ధమవుతున్నారు. మరోవైపు సహజసిద్ధ రంగులనే వాడాలని జనవిజ్ఞాన వేదిక ప్రచారం చేపట్టింది. కృత్రిమ రంగులతో ఆరోగ్యం దెబ్బతింటుందని హెచ్చరించింది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# ప్రతి ఇంటిలో సౌర వెలుగులు



## వచ్చే నాలుగేళ్లు విద్యుత్ చార్జీలు పెంచం

## అసెంబ్లీలో సీఎం చంద్రబాబు స్పష్టీకరణ

- గత ఐదేళ్లూ కమీషన్ల కోసమే విద్యుత్ కొనుగోళ్లు
- ఆ భారం ప్రజలపై వేసి భారీగా బాదుడు
- వివిధ చార్జీల పేరిట 32 వేల కోట్ల వడ్డింపు
- ప్రాజెక్టుల జాప్యం, అనాలోచిత నిర్ణయాలు..
- తొమ్మిది నెలల్లోనే పరిస్థితిని గాడిన పెట్టాం
- యూనిట్ ధర 5.16 నుంచి 4.80కు తెస్తాం
- ఇంధన రంగంలోకి రానున్న 10 లక్షల కోట్లు

**యూనిట్ ధర 5.16 నుంచి 4.80కు తెస్తాం**



అమరావతి, **మార్చి 13** ప్రజావినికిడి:
రాష్ట్రంలో విద్యుత్ రంగానికి గత ఐదేళ్లలో చీకట్లు ముసిరాయని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. తాము తొమ్మిది నెలల్లోనే పరిస్థితిని గాడిన పెట్టామని, ప్రతి ఇంటి నుంచీ విద్యుత్ ఉత్పత్తి చేసి ప్రజలకు ఆదాయ వనరుగా మార్చనున్నామని తెలిపారు. గురువారం శాసనసభలో విద్యుత్ రంగంపై జరిగిన లఘు చర్చలో చంద్రబాబు ప్రసంగించారు. "గత వైసీపీ ప్రభుత్వ తప్పుడు నిర్ణయాలు, ఒక వ్యక్తి(జగన్) మూర?పు చర్యల వల్ల రాష్ట్ర విద్యుత్ రంగంపై వేల కోట్ల రూపాయల భారం పడింది. ప్రజలు విద్యుత్ బిల్లులు ముట్టుకుంటే షాక్ కొట్టేలా తొమ్మిది సార్లు ధరలు పెంచిన ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కింది.

వృథా తగ్గించి, ఉత్పత్తి పెంచి నాణ్యమైన విద్యుత్ రైతులకు పగటి పూట తొమ్మిది గంటలు ఇస్తున్నాం. ఇంధన రంగంలో పది లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు సాధించనున్నాం. రాబోయే నాలుగేళ్లలో విద్యుత్ చార్జీలు పెంచబోమని ప్రజలకు మాటిస్తున్నాను." అని చంద్రబాబు తెలిపారు. ఇంకా ఆయన ఏమన్నారంటే..

**కరెంటు స్వాపింగ్‌కు శ్రీకారం**

"ప్రజలనే విద్యుత్ ఉత్పత్తిదారులుగా తీర్చిదిద్ది కరెంటు స్వాపింగ్ విధానానికి శ్రీకారం చుడతాం. రాష్ట్రంలోని ప్రతి ఇంటిపై సోలార్ విద్యుత్ పలకలు ఏర్పాటు చేసి సొంత అవసరాలకు ఉత్పత్తి చేసుకునేలా ప్రోత్సహిస్తాం. మిగిలిన విద్యుత్‌ను ప్రభుత్వమే యూనిట్ రూ.2.09తో కొనుగోలు చేస్తుంది. ప్రభుత్వాలకు ఇప్పటి వరకూ ఎక్సైజ్, మైనింగ్, పెట్రోల్, డీజిల్ లాంటి వాటితోనే ఆదాయం అధికంగా ఉంది. ఇప్పుడు విద్యుత్ కూడా ఆదాయం తెచ్చిపెట్టబోతోంది. రాష్ట్రంలో 160గిగావాట్ల మేర పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా నిర్దేశించుకున్నాం. విద్యుత్ రంగంలో ఇప్పటికే ఐదు లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. తద్వారా 3.70లక్షల మందికి ఉద్యోగాలు వచ్చాయి."

**కొనుగోలు వ్యయం తగ్గిస్తాం**

"రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తిపై దృష్టి సారించాం. యూనిట్ కొనుగోలు ధరను 5.16రూపాయల నుంచి 4.80రూపాయలకు తగ్గిస్తాం. భూతాపం వల్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి కోసం ప్రయత్నాలు ముమ్మరం అయ్యాయి. కృష్ణపట్నం స్టేజ్ 2, వీటీపీఎస్ స్టేజ్ 5, పోలవరం హైడ్రో పవర్ లాంటి ప్రాజెక్టుల నిర్మాణంలో గత ప్రభుత్వం చేసిన జాప్యం వల్ల అదనపు భారం పడుతోంది. ఒక అసమర్థుని వల్ల రూ.62,826కోట్ల అప్పు... రూ.1,12,422 కోట్లకు పెరిగింది. ఉత్పత్తి ప్రాజెక్టులకు ప్రాధాన్యం ఇస్తున్నాం. ప్రజలపై భవిష్యత్తులో భారం పడకుండా దూరదృష్టితో వ్యవహరిస్తున్నాం. రాబోయే ఐదేళ్లలో జెన్‌కో ద్వారా మనకు అవసరమైన విద్యుత్ ఉత్పత్తి చేసుకోవడానికి 1.07 కోట్ల విలువైన ప్రాజెక్టులు పూర్తి చేయబోతున్నాం. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగంలో ఇప్పటివరకు వెనుకబడి ఉన్నాం. దీనిని అధిగమించడం కోసం రాష్ట్రంలో ప్రతి 30 కిలోమీటర్ల దూరంలో ఒక చార్జింగ్ స్టేషన్ ఏర్పాటు చేయబోతున్నాం. ట్రాన్స్ మిషన్ కెపాసిటీ పెంపునకు రూ.16,500కోట్లు ఖర్చు చేయబోతున్నాం." అని సీఎం వెల్లడించారు.


# నేడు జనసేన విజయకేతన సభ



అమరావతి,**మార్చి 13** ప్రజావినికిడి:
ఉమ్మ డి తూర్పుగోదావరి జిల్లా రాజకీయంగా సెంటిమెంట్‌గా మారిన నేపథ్యంలో ఇక్కడి నుంచే తన విజయకేతన సభను నిర్వహించాలని నిర్ణయించింది. దీంతో పవన్ సైతం సభావేదికకు విజయకేతన సభ అని స్వయంగా నామకరణం చేశారు. అలాగే సభకు మూడు ప్రవేశ ద్వారా లు ఏర్పాటుచేయగా, వాటికి పిఠాపురం రాజా శ్రీరాజా సూర్యారావు బహుదూర్, విద్యాదాత మల్లాడి సత్యలింగం నాయకర్, అపర అన్న పూర్ణ డొక్కా సీతమ్మల పేర్లు పెట్టడం ద్వారా ఉమ్మడి జిల్లాకు తగిన ప్రాధాన్యం కల్పించారు. రాజకీయంగా ఇన్నేళ్లల్లో ఎన్నో ఆటుపోట్లను చూసిన జనసేనకు 2024 ఎన్నికలు కనివినీ ఎరుగని విజయాన్ని కట్టబెట్టడం, తొలిసారి అధికారంలోకి రావడంతో సాకారమైన కలను అచ్చొచ్చిన గోదావరి జిల్లా నుంచే పంచుకోవాలనే ఉద్దేశంతో ఇక్కడే సభ నిర్వహిస్తున్నారు. దీంతో ఇప్పుడు రాష్ట్రంలో అందరి దృష్టి పిఠాపురంపైనే పడింది. తనకు రాజకీయంగా అండగా నిలబడుతోన్న గోదావరి జిల్లాలోని పిఠాపురం నుంచే 2024లో బరిలోకి దిగారు. అఖండ మెజార్టీతో విజయం సాధించి తొలి సారి ఎమ్మెల్యేగా గెలిచి డిప్యూటీ సీఎం అయ్యా రు. ఈ నేపథ్యంలో రాజకీయంగా తిరుగులేని విజయం సాధించిపెట్టడంతో గోదావరి జిల్లా పై మరింత ప్రేమతో ఇక్కడి నుంచే తన విజయ ప్రస్థానం పంచుకోవాలని పవన్ భావిస్తు న్నారు. అటు సభలో పిఠాపురంలో తనను గెలి పించిన ప్రజలకు పవన్ ధన్యవాదాలు తెలప నున్నారు. మరోపక్క సభ సాయంత్రం నాలుగు గంటలకు ప్రారంభం కానుంది. మొత్తం ఐదు గంటలపాటు కార్యక్రమాలు నిర్వహిస్తారు. పవన్‌కల్యాణ్ ప్రసంగంతో సభ ముగుస్తుంది. జనసేన పార్టీ పుట్టిందే ప్రజాసమస్యలపై పోరుకోసం. పార్టీ ఆవిర్భావం నుంచి అధికారంలోకి వచ్చిన వరకు ఇన్నేళ్లలో ఎన్నో సమ స్యలపై జనంకోసం జనసేన పోరాటాలు చేసింది. స్వయంగా పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ అనేక సమస్యలపై పోరాటాలను తూర్పు గోదావరి జిల్లా నుంచే ప్రారంబించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అరాచకాలు, అక్ర మాలపై ప్రత్యక్షంగాను, పరోక్షంగాను కదిలి అప్పటి సర్కారు వెన్నులో వణుకు పుట్టించారు. దీంతో జనం తమ సమస్యల కోసం ఎన్నోసార్లు జనసేనవైపు చూశారు. ప్రజల కోసం ప్రభుత్వాలపై ఎంత వరకు అయినా పోరాడుతుందని చేసి చూపించారు. దీంతో గడచిన అయిదేళ్లలో గోదావరి జిల్లా ప్రజల గుండెల్లో మరింతగా నాటుకుపో యింది. దీని ఫలితంగా పంచాయతీ, జడ్పీ, మున్సిపల్ ఎన్నికల్లో చిన్నచిన్న విజయాలతో జిల్లాలో తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించింది. గతేడాది అసెంబ్లీ ఎన్నికల సమయంలో జనసేనకు టీడీపీతో పొత్తు కుదరడంతో ఆ కలయిక గోదావరి జిల్లాలో ఓట్ల సునామీ సృష్టించింది.

# జగన్‌తో పిన్నెల్లి గ్రామస్థుల భేటీ

## వారికి అండగా ఉంటామని హామీ



అమరావతి,**మార్చి 13** ప్రజావినికిడి: గ్రామ బహిష్కరణకు గురైన బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని వైయస్ జగన్ హామీ ఇచ్చారు. వైసీపీ సానుభూతిపరులన్న కారణంతో గ్రామం నుంచి బహిష్కరించారని.. గ్రామంలోకి వస్తే చంపేస్తామని కూటమి నేతలు బెదిరిస్తున్నారని బాధిత కుటుంబ సభ్యులు జగన్‌కు చెప్పుకున్నారు. ఈ సందర్భంగా వారికి అండగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉంటుందని జగన్ భరోసానిచ్చారు.తాడేపల్లి వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఆ పార్టీ అధినేత వైయస్ జగన్‌ను గురజాల నియోజకవర్గం మాచవరం మండలం పిన్నెల్లి గ్రామస్తులు కలిశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే.. దాదాపు 400 వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరుల కుటుంబాలపై గ్రామ బహిష్కరణ వేటు వేసింది. బహిష్కరణకు గురైన కుటుంబాలు మైనారిటీ, ఎస్సీ, బీసీలకు చెందినవే కావడం గమనార్హం. గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో పిన్నెల్లి గ్రామస్తులు వైయస్ జగన్‌ను కలిశారు. వీరితో పాటు తురకపాలెం, మాదెనపాడు, చెన్నాయపాలెం గ్రామాలకు చెందిన మరికొంత మంది కూడా జగన్‌ను కలిశారు. పిన్నెల్లి గ్రామ బహిష్కరణ విషయంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ న్యాయపరంగా హైకోర్టులో కూడా పోరాడుతుంది. వచ్చే రెండు నెలల్లో ఛలో పిన్నెల్లి కార్యక్రమానికి ఆపార్టీ సిద్ధమవుతుందని సమాచారం.

# నాగబాబు, బీద రవిచంద్ర సహా ఎమ్మెల్సీలుగా ఐదుగురు ఏకగ్రీవం

**టీడీపీ నుండి ముగ్గురు నామినేషన్లు**
**బీజేపీ నుండి సోము వీర్రాజు, జనసేన నుండి నాగబాబు నామినేషన్లు**
**ఏకగ్రీవమైనట్లు ప్రకటించిన రిటర్నింగ్ అధికారి**



అమరావతి, **మార్చి 13** ప్రజావినికిడి:
ఆంధ్రప్రదేశ్ ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు ఐదు నామినేషన్లు మాత్రమే దాఖలు కావడంతో ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు ఈరోజు సాయంత్రంతో ముగిసింది. టీడీపీ నుండి ముగ్గురు, జనసేన, బీజేపీ నుండి ఒక్కొక్కరు చొప్పున నామినేషన్లు దాఖలు చేశారు.ఏకగ్రీవం కావడంతో జనసేన తరఫున నామినేషన్ దాఖలు చేసిన కొణిదెల నాగేంద్రరావు (నాగబాబు), బీద రవిచంద్ర (టీడీపీ), బి తిరుమల నాయుడు (టీడీపీ), కావలి గ్రీష్మ (టీడీపీ), సోము వీర్రాజు (బీజేపీ) ఏకగ్రీవమైనట్లు రిటర్నింగ్ అధికారి ఆర్ వనితారావు వెల్లడించారు. అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రాలు అందించారు.

# ఏపీలో పాలిటెక్నిక్ కాలేజీల్లో ప్రవేశాల కోసం దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం

**ఏప్రిల్ 15 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ**
**ఎస్ఎస్‌సీ హాల్ టికెట్‌తో దరఖాస్తు చేసుకునే అవకాశం**


అమరావతి,మార్చి 13 ప్రజావినికిడి:
ఆంధ్రప్రదేశ్‌లో పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశాల కోసం నిర్వహించే పాలిసెట్ (%ూూ ౣశీశ్రీఎవీ% 2025) కు దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైంది. ఆసక్తి కలిగిన విద్యార్థులు ఏప్రిల్ 15 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. పదో తరగతి విద్యార్థులు తమ ఎస్ఎస్‌సీ హాల్ టికెట్ నంబర్ ఎంటర్ చేసి దరఖాస్తు చేయవచ్చు. ఈ పరీక్షకు సంబంధించి పాత ప్రశ్నాపత్రాలు, మెటీరియల్ (తెలుగు, ఇంగ్లీషు మీడియం) ను రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ ఏపీ పాలిసెట్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచడం జరిగింది. ఆన్‌లైన్ దరఖాస్తు, మెటీరియల్, పాత ప్రశ్నాపత్రాల కొరకు క్లిక్ ఇక్కడ చేయండి, పాలిసెట్ స్టడీ మెటీరియల్ (తెలుగు), స్టడీ మెటీరియల్ (ఇంగ్లీషు) ఇక, ఏపీ పాలిసెట్ పరీక్ష ఏప్రిల్ 30న జరగనుంది. ఆబ్జెక్టివ్ విధానంలో జరిగే ఈ పరీక్షలో మొత్తం 120 ప్రశ్నలు ఉంటాయి. మ్యాథమెటిక్స్ నుంచి 50, ఫిజిక్స్ నుంచి 40, కెమిస్ట్రీ నుంచి 30 చొప్పున ప్రశ్నలు ఉంటాయి. ఒక్కో ప్రశ్నకు ఒక్కో మార్కు, నెగిటివ్ మార్కులు లేవు. ఓసీ, బీసీ అభ్యర్థులు రూ.400లు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులైతే రూ.100లు దరఖాస్తు రుసుముగా చెల్లించాల్సి ఉంటుంది.

# ఆర్‌వోఆర్ సవరణ బిల్లుకు శాసనసభ ఆమోదం



అమరావతి,**మార్చి 13** ప్రజావినికిడి: ఆంధ్రప్రదేశ్ భూ హక్కులు, పట్టాదారు పాస్‌పుస్తకాల సవరణ బిల్లు-2025కు శాసనసభ ఆమోదం తెలిపింది. అప్పిలేట్ అధికారాలను డీఆర్‌వోల నుంచి ఆర్డీవోలకు బదిలీ చేస్తూ ప్రతిపాదించిన ఈ ఆర్‌వోఆర్ చట్ట సవరణ బిల్లును రాష్ట్ర రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ గురువారం శాసనసభలో ప్రవేశపెట్టగా.. దీనిపై ఎలాంటి చర్చ లేకుండానే సభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది.

# సినీ దర్శకుడు డాక్టర్ పిసి ఆదిత్య కు మహాత్మా గాంధీ స్మారక పురస్కారం..






ప్రజావినికిడి,(హైదరాబాద్):
నిత్య ప్రయోగశిలి విలక్షణ దర్శకుడు డాక్టర్ పిసి ఆదిత్యను మరో అత్యున్నత పురస్కారం వరించింది.భువనేశ్వర్ ఒడిస్సా కు చెందిన ప్రముఖ సేవా సంస్కృతిక సంస్థ ఫేమస్ పీపుల్ ఇండియా వారు దర్శకుడు పిసి ఆదిత్యను ప్రముఖ వ్యక్తిగా గుర్తించి మహాత్మా గాంధీ స్మారక విశిష్ట వ్యక్తిగా అవార్డును ప్రకటించారు.గురువారం రోజు ఈ విశిష్ట పురస్కారాన్ని తెలంగాణ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ టిపిసిసి ప్రచార కమిటీ కో కన్వీనర్ ప్రముఖ సంఘ సేవకులు ఉప్పల శ్రీనివాస గుప్తా ఆదిత్య సత్కరించి మహాత్మా గాంధీ స్మారక పురస్కారం అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా శ్రీనివాస గుప్తా మాట్లాడుతూ గత 30 ఏళ్ళుగా సినీ రంగంలో ఎన్నో ప్రయోగాత్మక చిత్రాలు రూపొందించి ఎందరో నూతన కళాకారులను ప్రోత్సహిస్తున్నటువంటి ఆదిత్య సినీ రంగానికి మరిన్ని సేవలు అందించి ఎన్నో అవార్డులు అందుకోవాలని అన్నారు.ఈ విశిష్ట పురస్కారం అందుకున్న ఆదిత్య స్పందిస్తూ నా ఆ విశ్రాంతి సినీ ప్రయాణంలో మరి కొంతమంది నూతననటీనటుల్ని సాంకేతిక నిపుణులను ప్రోత్సహిస్తానని హామీ ఇచ్చారు.

# సప్తగిరి పెళ్లికాని ప్రసాద్..




టాలీవుడ్‌లో కామెడీ బ్యాక్ డ్రాప్ లో తెరకెక్కిన సినిమాలకు ఎల్లప్పుడూ డిమాండ్ ఉంటుంది. ఇక అలాంటి జానర్‌లో మంచి కామెడీ టైమింగ్ ఉన్న సప్తగిరి ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం పెళ్లికాని ప్రసాద్. ఎప్పుడూ వెండితెరపై నవ్వులు పూయించే అతను, ఈసారి హీరోగా తనదైన స్టైల్‌లో ఫుల్ ఎంటర్టైన్మెంట్ అందించేందుకు సిద్ధమవుతున్నాడు. మార్చి 21న థియేటర్లలో ప్రేక్షకులను అలరించబోతున్న ఈ సినిమాకు అభిలాష్ రెడ్డి గోపిడి దర్శకత్వం వహించారు. ఇక లేటెస్ట్ గా విడుదలైన ట్రైలర్ సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది.ట్రైలర్ చూస్తే సినిమా ప్రధానంగా హీరోకు పెళ్లి కావట్లేదు అనే సున్నితమైన అంశాన్ని కామెడీగా చూపించబోతున్నట్లు కనిపిస్తోంది. 36 ఏళ్ల వయసులోనూ పెళ్లి కాకుండా మిగిలిపోయిన ఓ వ్యక్తి జీవితంలో ఎదురయ్యే పరిస్థితులను ఎంటర్టైన్మెంట్ గా రూపొందించారని అనిపిస్తోంది. పెళ్లి ఆలస్యం అవుతున్నప్పుడు కుటుంబ సభ్యులు చెప్పే మాటలు, సమాజం చూపే ప్రెజర్, పెళ్లి విషయంలో వచ్చే ఆశలు, భయాలు అన్నీ ట్రైలర్‌లోనే చూపించారు.ముఖ్యంగా సప్తగిరి నటన ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించేలా ఉంది. సినిమాలో కామెడీ మాత్రమే కాదు, కొంతవరకు సోషల్ సబ్జెక్ట్‌ను కూడా టచ్ చేశారు. పెళ్లి అనే అంశాన్ని చాలా మందిని ప్రభావితం చేసేలా కథను మలిచిన విధానం ఆసక్తిని రేకెత్తిస్తోంది. అలాగే, వధువు కుటుంబం వారి అంచనాలు, పెళ్లి సంబంధంలో తీసుకునే డిమాండ్లు వంటి అంశాలను చాలా హాస్యంగా ప్రెజెంట్ చేశారు.టెక్నికల్‌గా కూడా సినిమా ఆకట్టుకునేలా ఉంది. సుజాత సిద్ధార్థ్ సినిమాటోగ్రఫీ సినిమా టోన్‌కి బాగా నప్పింది. కామెడీ సినిమాలకు ముఖ్యంగా బ్యాగ్రౌండ్ స్కోర్ చాలా ముఖ్యం. ఈ విషయాన్ని గమనించి, శేఖర్ చంద్ర అదిరిపోయే సంగీతాన్ని అందించినట్లు ట్రైలర్‌లోనే అనిపిస్తోంది. ఎడిటింగ్ కూడా చాలా క్రిస్ప్‌గా ఉండేలా అనిపిస్తోంది. సినిమాకు సంబంధించిన విజువల్స్, నేపథ్య సంగీతం, డైలాగ్స్ అన్నీ కలిసి హిట్ గ్యారంటీ అనేలా ఉన్నాయి.


# కాలేజ్ రోజుల్లో ఎన్నో లవ్ ప్రపోజల్స్

టాలీవుడ్ హీరో నాగ చైతన్య, హీరోయిన్ శోభితా ధూళిపాళ ఎప్పట్నుంచో ప్రేమలో ఉన్నారని వార్తలొచ్చాయి. కానీ అప్పుడు మాత్రం తమ మధ్య ఎలాంటి బంధం లేదని చెప్తూ తమ ప్రేమను రహస్యంగానే ఉంచారు. మొత్తానికి గతేదాది డిసెంబర్ లో ఈ ప్రేమికులు ఇరు కుటుంబాలను ఒప్పించి, పెద్దల అంగీకారంతో పెళ్లి చేసుకుని ఒకటైన విషయం తెలిసిందే. నాగ చైతన్య శోభిత కంటే ముందు సినీ తార సమంతను ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. కానీ వ్యక్తిగత మనస్పర్థల వల్ల పరస్పర అంగీకారంతో చై, సమంతలు విడాకులు తీసుకున్నారు. విడాకులు తీసుకున్న తర్వాత నుంచి చైతన్య, శోభితతో ప్రేమలో ఉన్నాడు. అయితే శోభిత, చైతన్య కంటే ముందు ఓ వ్యక్తిని ప్రేమించిందట. ఈ విషయాన్ని స్వయంగా శోభితానే ఓ ఇంటర్వ్యూలో వెల్లడించింది. తన స్కూల్ డేస్ లో శోభిత ఓ అబ్బాయిని ఇష్టపడిందట. కానీ ఆ అబ్బాయి మాత్రం అసలు శోభిత వైపే చూసేవాడు కాదట. అతని బిహేవియర్ చూసి తనకు చాలా బాధేసేదని చెప్పిన శోభిత, అతని చూపు తన వైపు తిప్పుకునేందుకు స్కూల్ లో వ్యాస రచన లాంటి పోటీలపై ఫోకస్ చేశానని తెలిపింది. ఆ పోటీల్లో టాపర్ గా నిలిస్తే అయినా ఆ అబ్బాయి తన వైపు చూస్తాడనుకుని ఆశతో శోభిత వాటిపై ఫోకస్ పెట్టిందట. అలా వాటిపై ఫోకస్ చేసే టైమ్ లో అతని గురించి పట్టించుకోవడం పూర్తిగా మానేశానని, క్రమంగా తన మెచ్యూరిటీ లెవెల్స్ పెరిగాయని శోభిత తెలిపింది. కాలేజ్ రోజుల్లో తనకు ఎన్నో లవ్ ప్రపోజల్స్ వచ్చాయని చెప్పిన శోభిత, తాను కూడా కొన్ని లెటర్స్ రాశానని చెప్పింది. అయితే అబ్బాయిల విషయంలో తన అభిరుచి అసలు బావుండేది కాదని చెప్పిన శోభిత మొత్తానికి అక్కినేని రాకుమారుడైన నాగ చైతన్యను పెళ్లాడి తన టేస్ట్ బెస్ట్ అని ప్రూవ్ చేసుకుంది. గతంలో మేజర్, గూఢచారి, కల్కి సినిమాల్లో మెప్పించిన శోభితా బాలీవుడ్ లో పలు సినిమాల్లో నటించింది. ప్రస్తుతం శోభిత గూఢచారి2లో నటిస్తోంది




# రోషన్ 'ఛాంపియన్' గ్లింప్స్..


టాలీవుడ్ యంగ్ హీరో రోషన్ తన మూడో చిత్రంగా 'ఛాంపియన్' అనే ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌లో నటిస్తున్నాడు. వైజయంతీ మూవీస్, స్వప్న సినిమాస్, జీ స్టూడియోస్ సమర్పణలో వస్తున్న ఈ చిత్రం స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కుతోంది. ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహిస్తుండగా, మిక్కీ జే మేయర్ సంగీతాన్ని అందిస్తున్నాడు. రోషన్ పుట్టినరోజు సందర్భంగా 'ఛాంపియన్' గ్లింప్స్‌ను విడుదల చేయగా, ఇది సినిమాపై అంచనాలను రెట్టింపు చేసింది. గ్లింప్స్‌లో బాల్ తన్నే షాట్‌తోనే కథలోని ప్రధాన విషయాన్ని హింట్ ఇచ్చారు. మట్టిలో తడిసిన రక్తపు కాళ్లతో బాల్‌ను తన్నుతున్న హీరో.. ఆ క్షణంలోనే ఒక విప్లవం మొదలైనట్టు అనిపిస్తోంది. హార్స్ రైడింగ్, అధికారుల బ్యాక్‌డ్రాప్.. ఇది కేవలం ఫుట్‌బాల్ గేమ్ మాత్రమే కాదని, పాత కాలం నాటి ఏదో గొప్ప విషయాన్ని హైలెట్ చేయనున్నట్లు అర్థమవుతుంది. కొంత మంది గుఱ్ఱస్వారులు ముందుకు దూసుకెళ్తున్న సన్నివేశం ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ షాట్ చూస్తుంటే, బ్రిటిష్ కాలం నాటి కథ అనిపిస్తోంది. రోషన్ లుక్ రఫ్ అండ్ టఫ్‌గా ఉండగా, అతని హావభావాలు గట్టిగా పోరాడే ఒక ఫైటర్‌ను గుర్తు చేస్తున్నాయి. టీజర్‌లో మరో హైలైట్ హీరో దూకుడు.. కాలితో తన్నుతూ వెళ్లే స్టంట్ ఒక పవర్‌ఫుల్ సీన్‌లా నిలిచింది. రోషన్ ఇప్పటి వరకు చేసిన పాత్రలకు పూర్తిగా భిన్నంగా ఇందులో కనిపిస్తున్నాడు. అతని హావభావాలు మ్యూజిక్, విజువల్స్‌కి పూర్తిగా సరిపోవడం స్పష్టంగా కనిపిస్తోంది. మిక్కీ జే మేయర్ సంగీతం ఈ గ్లింప్స్‌లో మరో ప్లస్. బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కథనం ఎమోషన్‌ను మలచడానికి బాగా ఉపయోగపడేలా ఉంది. విజువల్స్‌కు తగ్గట్టుగా సౌండ్ డిజైన్, గ్రాండియర్ లుక్ సినిమాకు అదనపు ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఇదే విధంగా ఫుల్ లెంగ్త్ టీజర్ కూడా భారీగా ఉంటుందని ఈ చిన్న వీడియో ద్వారా అర్థమవుతోంది. ఫుట్‌బాల్ మాత్రమే కాదు, ఈ గేమ్ వెనుక ఉన్న కథ, హీరో పాత్ర, దేశభక్తితో కూడిన పోరాటం ఎలా ఉంటుందనేది త్వరలో క్లారిటీ రానుంది. మొత్తానికి 'ఛాంపియన్' గ్లింప్స్ ద్వారా ఈ సినిమా ప్రేక్షకుల్లో సరికొత్త ఆసక్తిని కలిగించిందనే చెప్పాలి.




# ఆకలితో రోడ్లపై తిరిగిన రోజులున్నాయ్: దర్శకుడు వంశీ



ఒక 'సితార' .. ఒక 'అన్వేషణ' .. ఒక 'లేడీస్ టైలర్' వంటి సినిమాలను ప్రేక్షకులు ఇప్పటికీ మరిచిపోలేదు. అందుకు కారణం వంశీ దర్శక ప్రతిభ అని చెప్పక తప్పదు. తక్కువ బడ్జెట్ లో నిర్మించిన ఆ సినిమాలు కథాకథనాల పరంగానే కాదు, మ్యూజికల్ హిట్ గా కూడా నిలిచాయి. తన కథలను .. పాటలను గోదావరి తీరంలో పరిగెత్తించిన వంశీని ఆ సినిమాలు ఒక ప్రత్యేకమైన స్థానంలో నిలబెట్టాయి. అలాంటి వంశీ ఇండస్ట్రీకి వచ్చి 50 ఏళ్లను పూర్తి చేసుకున్నారు. తాజాగా ఆయన ఏబీఎన్ వారికి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, తనకి సంబంధించిన అనేక విషయాలను గురించి ప్రస్తావించారు. "నా 50 ఏళ్ల కెరియర్ ను గురించి తలచుకుంటే, ఎలా మొదలైంది .. ఎలాంటి మలుపులు తిరిగింది నా కళ్లముందు కదులుతూ ఉంది. బ్రహ్మచారిగా ఉన్నప్పుడు కోడంబాకం రోడ్లపై ఆకలితో ఎలా తిరిగాననేది నాకు గుర్తుంది" అని అన్నారు. "నేను చేసిన సినిమాలలో 'సితార' నాకు మంచిపేరు తెచ్చిపెట్టింది. అలాంటి ఒక గొప్పకథ దగ్గర ఉంది. గతంలో నాతో హిట్ సినిమాలు చేసిన ఒక నిర్మాతకు ఆ కథను వినిపించాను. వాళ్లకు ఆ కథ చాలా బాగా నచ్చింది. మంచి హ్యూమర్ .. గొప్ప గొప్ప విజువల్స్ .. చక్కని సంగీతానికి అవకాశం ఉన్న కథ అది. ఆ కథను సినిమాగా చేస్తే తప్పకుండా మరో అద్భుతమవుతుందనే నమ్మకం ఉంది" అని అన్నారు. మరి ఆ ప్రాజెక్టు ఎప్పుడు పట్టాలెక్కుతుందనేది చూడాలి.



# శ్రియా వయసు తగ్గుతుందా ఏంటి?

2001లో 'ఇష్టం' సినిమాతో టాలీవుడ్‌లో శ్రియా సరన్ అడుగు పెట్టింది. మొదటి సినిమానే భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. అంతే కాకుండా నటనకు ఆస్కారం ఉన్న పాత్ర చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. ఇష్టం సినిమాతో టాలీవుడ్‌లో జెండా పాతిన శ్రియా వెనక్కి తిరిగి చూసుకునే అవకాశం రాలేదు. ఇష్టం సినిమా సూపర్ హిట్ కావడంతో వెంటనే స్టార్ హీరో నాగార్జున సినిమాలో నటించే అవకాశం దక్కించుకుంది. అప్పట్లో నాగార్జున సినిమాలో నటించే అవకాశం రావడం అనేది స్టార్ హీరోయిన్ కావడానికి దారి వంటిది అంటారు. అలా నాగార్జున నటించిన సంతోషం సినిమాలో సెకండ్ హీరోయిన్‌గా నటించినప్పటికీ ఎక్కువ గుర్తింపు ఈమెకే లభించింది. నాగార్జునతో సినిమా తర్వాత మరోసారి బాలకృష్ణతో సినిమాలో నటించింది. బాలకృష్ణ సూపర్ హిట్ బ్లాక్ బస్టర్ చెన్నకేశవ రెడ్డి సినిమాలో శ్రియా నటించింది. ఆ తర్వాత తరుణ్‌తో నువ్వే నువ్వే, ఉదయ్ కిరణ్ తో నీకు నేను నాకు నువ్వు, మెగాస్టార్ చిరంజీవితో ఠాగూర్ సినిమాలు చేసింది. ఇండస్ట్రీలో అడుగు పెట్టినప్పటి నుంచి వరుసగా మూడు సంవత్సరాలు వరుస విజయాలను సొంతం చేసుకుంది. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా అర డజను సినిమాలు వరుసగా ఈమెకు సక్సెస్‌ను తెచ్చి పెట్టడంతో దాదాపు రెండు దశాబ్దాల పాటు సినిమా ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్‌గా నిలిచింది. తెలుగులోనే కాకుండా హిందీ, తమిళ్, ఇంగ్లీష్ సినిమాలోనూ శ్రియా నటించిన విషయం తెల్సిందే.



# రాజా సాబ్ ఆడియన్స్ కు రేర్ ఎక్స్ పీరియన్స్..

రెబల్ స్టార్ ప్రభాస్ మారుతి కాంబినేషన్ లో వస్తున్న సినిమా రాజా సాబ్. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తున్న ఈ సినిమాలో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్ హీరోయిన్ గా నటిస్తున్నారు. ఈ సినిమాకు థమన్ మ్యూజిక్ అందిస్తున్నారు. థ్రిల్లర్ జోనర్ లో వస్తున్న ఈ సినిమా విషయంలో మేకర్స్ ప్లానింగ్ అంతా ఒక రేంజ్ లో ఉంది. ఐతే స్టార్ సినిమాల్లో థ్రిల్లర్ జోనర్ సినిమాలు చాలా అరుదు. అందులోనూ ప్రభాస్ లాంటి స్టార్ తో ఇలాంటి అటెంప్ట్ నెవర్ బిఫోర్ అని చెప్పొచ్చు. ఇప్పటివరకు రాజా సాబ్ సినిమా నుంచి కేవలం ప్రభాస్ ఎంట్రీ తో పాటు మోషన్ పోస్టర్ మాత్రమే వచ్చాయి. సినిమా నుంచి టీజర్ కోసం ఫ్యాన్స్ ఎంతగానో ఎదురుచూస్తున్నారు. ఐతే రాజా సాబ్ సినిమా నుంచి లేటెస్ట్ గా వస్తున్న టాక్ ఏంటంటే ఇది ఆడియన్స్ కు ఒక రేర్ ఎక్స్ పీరియన్స్ అందిస్తుందని అంటున్నారు. రెగ్యులర్ థ్రిల్లర్ కథలు, సినిమాలకు భిన్నంగా ఈ సినిమా నెక్స్ట్ లెవెల్ లో ఉండబోతుందని తెలుస్తుంది. థ్రిల్లర్ సినిమా అనగానే భయ పెట్టడం నవ్వించడం ఉంటాయి ఐతే ఈ సినిమాలో ఆ రెండిటితో పాటు ఆడియన్స్ కు ఒక కొత్త ఎక్స్ పీరియన్స్ కూడా ఫీల్ అయ్యే ఛాన్స్ ఉంటుందట. పాన్ ఇండియాలో భారీ క్రేజ్ ఉన్న ప్రభాస్ ఇలాంటి కథను ఎంపిక చేసుకోవడమే పెద్ద సాహసం అనిపించేలా ఈ సినిమా ఉంటుందని తెలుస్తుంది. సినిమాను అసలైతే ఈ సమ్మర్ కి తీసుకు రావాలని అనుకున్నారు కానీ కుదరలేదు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613